
లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:301 బుధవారం ,24-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## యువతలో నైపుణ్యం పెంచేలా
# క్వాంటం టెక్నాలజీ కోర్సులు




**– పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్**
**– ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

ఏపీలోని యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను కూడా అందించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు టెక్ విద్యార్థులు క్వాంటం, ఏఐ రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతోపాటు... పాఠశాల స్థాయి నుంచే క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను ఐఐటీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా తయారు చేసిన యాక్షన్ ప్లాన్ ను ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఏపీలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రైవేట్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన ఉండాలి. 7,8,9 తరగతుల చదివే విద్యార్థులకు క్వాంటంపై

### "క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగం
అమరావతి
– క్వాంటం ప్రోగ్రామ్ లో వివిధ అంశాలను ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించిన 2

అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇందుకోసం పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయండి. దీని కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్ట్నర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. ఆ సమ్మిట్ లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయి. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్ హ్యాన్స్ డ్ లెర్నింగ్ వేదికను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. 2026 జనవరి నెలాఖరు లోగా క్వాంటం టెక్నాలజి లో నైపుణ్యాలు కల్పించేలా పాఠ్యాంశాల రూపకల్పన జరగాలి. వివిధ ఐఐటీలు క్వాంటం విషయంలో చేస్తోన్న అధ్యయనాలను కూడా పరిశీలించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఈ సమావేశంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు... ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగీతం, సాహిత్యం, సంస్కృతి భారతీయ సంపదకు మూలాలు
**– అన్నమయ్య సంకీర్తనలను ప్రజలకు చేరువ చేసే శోభారాజు కార్యక్రమాలకు పూర్తి సహకారం**
**– 'తందనానా' విజేతలకు పతకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**



**అమరావతి, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

సంగీతం, సాహిత్యం, సంస్కృతి భారతీయ సంపదకు మూలాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కళాకారుల ద్వారా అన్నమయ్య కీర్తలను ప్రజలకు చేరువు చేస్తున్న డాక్టర్ శోభారాజు కార్యక్రమాలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అన్నమయ్య అంతర్జాతీయ సంకీర్తన పోటీలు "తందనానా – 2025"లో విజేతలైన ముగ్గురు గాయనీ గాయకులకు ముఖ్యమంత్రి బంగారు పతకాలను బహుకరించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సబ్ జూనియర్ విభాగంలో భట్టిప్రోలు మేఘన, జూనియర్ విభాగంలో చిర్పల్లి శ్రీమహాలక్ష్మి, సీనియర్ విభాగంలో సముద్రాల లక్ష్మీ హరిచందన సీఎం చేతుల మీదుగా బంగారు పతకాలను అందుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ....."సంగీతం, సాహిత్యం, సంస్కృతులే విలువలు నేర్పే సాధనాలు...భారతీయ మూలాలు. భారతీయ సంగీతంతో భక్తి ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడు తాళ్లపాక అన్నమాచార్యులు. 32 వేల సంకీర్తనలు రచించారు. సామాన్యులకు అర్థమయ్యే భాషలో అన్నమయ్య కీర్తనలు ఉంటాయి. అన్నమాచార్య కీర్తనలకు ప్రాచుర్యం కల్పించే ఉద్దేశ్యంతో ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్స్ ప్రాంతంలో అన్నమయ్యపురం ఏర్పాటు చేశాం. అన్నమయ్య సంకీర్తనలను విశ్వవ్యాప్తం చేసేందుకు గత 42 ఏళ్లుగా కృషి చేస్తున్న అన్నమాచార్య భావనా వాహిని సంస్థను అభినందిస్తున్నా. 'తందనాన' పేరుతో అన్నమాచార్య అంతర్జాతీయ సంకీర్తనా పోటీలను శోభారాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. భావితరాలకు అన్నమయ్య సంకీర్తనల మాధుర్యాన్ని అందించి... యువ కళాకారులను అత్యున్నత స్థాయిలో ప్రోత్సహిస్తున్నారు. 12 దేశాల్లో 700పైగా కచేరీలు నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలను సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే భాషలో చెప్పారు. శోభారాజు అన్నమయ్య కీర్తనలకు ఒక బ్రాండ్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే హైదరాబాద్‌లోని అన్నమయ్య పురంను సందర్శిస్తాను"అని ముఖ్యమంత్రి చెప్పారు.

# అటవీ మార్గాల్లో వన్యప్రాణుల ప్రమాదాలు నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
**– వేర్వేరు ఘటనల్లో ఆడ పులి, చిరుత మృతి చెందడం దురదృష్టకరం**
**– 2 ఘటనలపై తక్షణం విచారణ జరిపి నివేదిక ఇవ్వండి**
**– అటవీశాఖ అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**

**అమరావతి, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

'పర్యావరణ సమతులతలో వన్య ప్రాణుల సంరక్షణ ప్రధాన అంశం. వన్యప్రాణుల రక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలి. ముఖ్యంగా అటవీ మార్గాల వెంట ప్రయాణించే వాహనదారులు మరింత బాధ్యతగా వ్యవహరించాల'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. మంగళవారం ప్రకాశం జిల్లా, మార్కాపురం అటవీ డివిజన్ పరిధిలో వాహనం ఢీకొని ఆడ పులి, ఆదోని రేంజ్ లో రైలు ఢీకొని చిరుత మృతి చెందిన ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. రెండు ప్రమాదాలపై తక్షణం విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. అటవీ సరిహద్దు మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మంగళవారం వేర్వేరు ఘటనల్లో ఆడ పులి, చిరుత మృతిపై అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఒకే రోజు రెండు ప్రమాదాల్లో పులి, చిరుత ప్రాణాలు కోల్పోవడం బాధించింది. అడవులు, వన్యప్రాణి సంచార మార్గాలకు సమీపంగా ఉన్న జాతీయ రహదారులు, రైల్వే లైన్ల వద్ద ప్రమాదాల నివారణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హైవే అథారిటీ, రైల్వే, పోలీస్ శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టాలి.


**– హాట్ స్పాట్స్ గుర్తించండి**

తరచు వన్యప్రాణులు ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, రంబుల్ స్ట్రిప్స్, బ్యారికేడ్లు, సోలార్ బ్లింకర్లు ఏర్పాటు చేయాలి. అటవీ మార్గాల సమీపంగా వెళ్లే రహదారుల వెంబడి రాత్రి సమయాల్లో వాహనాల వేగంపై పరిమితులు విధించి నిబంధనలు కఠినంగా అమలు చేయాలి. స్పీడ్ గన్స్, ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు వినియోగించి పరిమితికి మించి వేగంతో వెళ్లే వాహనాలపై జరిమానాలు విధించాలి. రాత్రి వేళల్లో గస్తీ పెంచాలి. వన్యప్రాణుల సంచారం, రక్షణపై వాహనదారులు, స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించాల"న్నారు.

## గుంతలు లేని రోడ్లుగా ఏపీని తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యం.




## ఈవీ బస్సు 'పల్లె వెలుగు' అయినా ఏసీనే




## దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది




## సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026 పోస్టర్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు




## ఏపీ అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




– జీవ వైవిధ్యం–ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం థీమ్‌తో క్యాలెండర్
– పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి పయ్యావుల కేశవ్, శాసన వ్యవస్థ సెక్రటరీ–జనరల్ ప్రసన్న కుమార్

**అమరావతి, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ ప్రచురించిన 2026 సంవత్సర కేలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో కలిసి ముఖ్యమంత్రి వాల్ కేలెండర్, టేబుల్ కేలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, శాసన పరిషత్ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర పాల్గొన్నారు.



**జీవ వైవిధ్యం–ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం థీమ్‌తో కేలండర్**

జీవవైవిధ్యం %-% ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో ఈ కేలెండర్ రూపొందించారు. తూర్పు కనుమలు, విశాలమైన గడ్డి మైదానాలు, కోరింగా మడ అడవులు, సుదీర్ఘ బంగాళాఖాత తీరప్రాంతం...ఇలా ఆంధ్రప్రదేశ్‌లోని విభిన్న ఆవరణ వ్యవస్థలకు చెందిన పన్నెండు వన్యప్రాణుల చిత్రాలతో కేలెండర్ తయారు చేశారు. ప్రకృతి వారసత్వం, కళా సంప్రదాయం, ఆధునికతలను మేళవింపు చేశారు. సాంప్రదాయ కలంకారీ శైలిలో అత్యంత సుందరంగా చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ చిత్రాలు రూపొందించేందుకు ఏఐని వినియోగించామని ప్రసన్న కుమార్ వివరించారు.

## పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిత్యం కష్టపడుతున్నారు.

– రాబోయే రోజుల్లో ప్రపంచంలో భారతదేశం నెంబర్ కాబోతున్నది.
– ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు.
– ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టి సమయం వస్తుంది.
– రాష్ట్రంలో 16 వేల పై నే టీచర్లను భర్తీ చేయడం జరిగింది.
– ప్రతి సంవత్సరం డి ఎస్ సి ద్వారా టిచర్లు నియమించడం జరుగుతుంది.
:జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి.


**బాపట్ల, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.మంగళవారం బాపట్ల జిల్లా కేంద్రం నందు గ్రాంట్ : సి యం ఎష్యురెన్స్ మరియు పి యం శ్రీ రూ. 148.80 o 64.70 లక్షలతో నూతనంగా నిర్మించిన పురపాలక ఉన్నత పాఠశాల భవనంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ,యం.పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ




రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2024 డిసెంబర్ 7న ఇదే పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఈ పాఠశాలలో ఉన్న సమస్యలను ఇబ్బందులను స్వయంగా ముఖ్యమంత్రి గారు పరిశీలించి వెంటనే ముఖ్యమంత్రి ఎస్యూరెన్స్ ద్వారా రూ.148.80 లక్షలు ముఖ్యమంత్రి గారి ప్రకటించడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారంగా సంవత్సరంలోపే ఈ పాఠశాల భవనాలు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. దీన్నిబట్టి రాష్ట్రంలో విద్యకు ఎంత ప్రధాన అయితే ఇస్తున్నామని. విద్యార్థులు భవిష్యత్తులో బాగుండాలని,అన్ని విధాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.


## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



– మామిడి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్లు సహకరించాలి
– ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగించే పల్ప్ యూనిట్లపై కఠిన చర్యలు
– ధాన్యం కొనుగోళ్లు సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, డిసెంబరు 23 లక్ష్యం న్యూస్**

రైతులకు ప్రయోజనం కలిగించేలా రబీ – ఖరీఫ్ – రబీ పంటలకు సంబంధించిన క్యాలెండర్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ, ఉద్యానశాఖలను ఆదేశించారు. దీనికి అనుగుణంగానే పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ జరిగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.




మంగళవారం సచివాలయంలో ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్ పై సమీక్ష నిర్వహించారు. వర్చువలుగా మంత్రులు కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ ఈ సమీక్షకు హాజరయ్యారు. రబీ– ఖరీఫ్– రబీ సీజన్లలో ఎలాంటి పంటలు వేయాలి.. రైతులకు ఏది ప్రయోజనం అన్న అంశాలను రైతుల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. పంట ఉత్పత్తుల నాణ్యత పెంచటంతో పాటు కోత సమయంలోనూ తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. కోల్డ్ చైన్ సహా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించటంతో పాటు ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లకు పంట ఉత్పత్తులను తరలించేలా రైల్ కార్గో లాంటి లాజిస్టిక్స్ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎదురవుతున్న బ్యాంకు గ్యారెంటీ సమస్యల్ని పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

# " క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగం

(మొదటిపేజీ తరువాయి )

- 25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం
-అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం
- విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారు.
- ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలను సాధించాం.
-గణితంలో జీరోను, అడ్వాన్స్డ్ అస్ట్రానామీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారు
- ఆర్ధికంగా బంగారు పిచ్చుక అనే పేరు భారత్ కు ఉండేది.
- 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేది
- ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా భారత్ ఉంది
- హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం కంటే టెక్నాలజీ అందిపుచ్చుకుని సేవల రంగంలో విప్లవం సాధించాం
- వైద్యులు, ఇంజనీరింగ్, ఐటీ నిపుణులు ఇతర దేశాలకు వెళ్లి భారతీయుల నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు
- మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జీఎస్టీ లాంటి సంస్కరణలతో అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా ఎదుగుతున్నాం
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులే వారిలోనూ ఏపీ నుంచి వెళ్లిన వారే ఉన్నారు
- ఇప్పుడు మన యువత భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా కనిపిస్తోంది
- ప్రధాని మోదీ రూపొందించిన వికసిత్ భారత్ లక్ష్యంతో మనదేశం అగ్రశ్రేణి ఆర్ధిక వ్యవస్థగా ఎదుగుతుంది
- 30 ట్రిలియన్ డాలర్ ఆర్ధిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది
- టెక్నాలజీ, ఇన్ఫ్రా డ్రివెన్ ,సస్టెయినబుల్, ఫ్యూచర్ రెడీ ఎకనామీగా భారత్ ఎదుగుతుంది.
- ఐటీ విప్లవం అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ నిపుణుల్ని తయారు చేసి ప్రపంచానికి అందించాం
- సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్ గా ఎదిగింది
- సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, అరవింద్ కృష్ణ లాంటి భారతీయులే గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారు
- విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ను ఏర్పాటు చేయబోతోంది
- గతంలో ఐటీఈఎస్ లాంటి సేవల్ని వివిధ దేశాలకు ఇక్కడి నుంచే అందించాం
- విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హబ్ గా మారుతోంది. ఇక్కడి నుంచే సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటు అవుతోంది
- అమరావతి నాలెడ్జి ఎకానమీ, క్వాంటం వ్యాలీగా ఉంటుంది
- తిరుపతి స్పేస్ సిటీగా నిర్మితం అవుతుంది. అనంతపురం, కడప లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయి
- విశాఖ- చెన్నై, చెన్నై బెంగుళూరు, బెంగుళూరు- హైదరాబాద్ కారిడార్ లు అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయి
- ఏపీని క్వాంటంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నాం
- వచ్చే 20 ఏళ్లలో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నాం
- అమరావతిలో క్వాంటం వ్యాలీ ద్వారా ఓ ఎకో సిస్టమ్ ను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- భారత్ లో నైపుణ్యాలు ఉన్నప్పటికీ , క్వాంటం రంగంలో మరింత పెట్టుబడుల విస్తృతి పెరగాల్సి ఉంది
- నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా పెద్ద ఎత్తున ఈ రంగంలో పెట్టుబడులు, నైపుణ్య కల్పన కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది
- ఐటీ విప్లవం లాగా ప్రపంచవ్యాప్తంగా క్వాంటం విప్లవాన్ని కూడా భారతీయులు అందిపుచ్చుకోవాల్సి ఉంది
-వైద్యం, విద్యుత్, సుస్థిర వ్యవసాయం, ఫైనాన్షియల్ మోడలింగ్, మెటీరియల్స్ డిస్కవరీ, వెదర్ ఫోర్ కాస్టింగ్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలు మానవాళికి ఉపకరిస్తాయి
- ఏఐ, క్వాంటం, శాటిలైట్, డ్రోన్ లాంటి టెక్నాలజీలతో వివిధ రంగాల్లో సుస్థిరత సాధించే అవకాశం ఉంటుంది
- అతి తక్కువ వ్యయంతోనే ప్రజలకు సేవలు అందించవచ్చు. క్వాంటం టెక్నాలజీ ద్వారా పరిశోధనలకు ఆకాశమే హద్దు.

## ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించాం





- క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తాం
- వ్యక్తిగత ఔషధాలు, ప్రివెంటివ్, క్యురేటివ్ హెల్త్ను క్వాంటం అప్లికేషన్ల ద్వారా అందించే అవకాశం ఉంటుంది
- సామర్ధ్యాలు, వేగం, కచ్చితత్వం లాంటివి క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించే అవకాశం ఉంటుంది
- ఓ ట్రాన్స్ఫర్మేషనల్ ఛేంజ్ క్వాంటం ద్వారా సాధించేందుకు ఆస్కారం ఉంది.
- ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ ను భారతీయులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాను
- ఏ సాంకేతికత అయినా విప్లవమైనా ఏపీ సారధ్యం వహిస్తుంది. ఎవరినీ అనుసరించదు
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను కూడా వచ్చే రెండేళ్లలో అమరావతి నుంచే ఉత్పత్తి
- క్వాంటం నిపుణులు, క్వాంటం కంప్యూటర్లు, పరికరాలను ఏపీ నుంచే ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందిస్తాం
- నవంబరు 13వ తేదీన ఇచ్చిన క్వాంటం ప్రోగ్రామ్ ప్రకటనకు అనూహ్య స్పందన వచ్చింది
- క్వాంటం నిపుణుల్ని తయారు చేసేందుకు ఇచ్చిన ఒక్క ప్రకటన ద్వారా 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు
- నిపుణుల్ని తయారు చేసుకునేలా వారికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం
- క్వాంటం రంగంలో స్కిల్ రోడ్ మ్యాప్నే సిద్ధం చేసుకున్నాం
- లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసుకోవటమే లక్ష్యం
- వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగానే వన్ ఐటీ, ఏఐ యూజ్ కేస్ ద్వారా వీటి విస్తృతిని పెంచుతున్నాం
- క్వాంటం అల్గారిథమ్స్ నేర్చుకోవటం ద్వారా విద్యార్థులు భవిష్యత్ నిపుణులుగా తయారవుతారు
- విజన్ను అందిపుచ్చుకోవాలని విద్యార్థులను కోరుతున్నాను. భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది
- ఏ అంశంలో అయినా ఏపీ ఫాస్ట్ లెర్నర్
- అమరావతిలో క్వాంటం వ్యాలీని అద్భుతంగా నిర్మిస్తున్నాం. ఎకోసిస్టంగా తీర్చిదిద్దుతున్నాం

## ఎపి సచివాలయంలో రామచంద్ర మిషన్, కన్హా శాంతివనం- హార్టఫుల్నెస్ ఇనిస్టిట్యూట్ హైదరాబాదు వారిచే మెడిటేషన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం.

**అమరావతి,23 డిశంబరు లక్ష్యం న్యూస్**

హైదరాబాదు రామచంద్ర మిషన్- కన్హా శాంతివనం-హార్ట్ఫుల్నెస్ ఇనిస్టిట్యూట్ కు చెందిన కమలేశ్ డి.పాటిల్ ఇంకా దాజీ,వారి బృందంచే మంగళవారం ఎపి సచివాలయంలో ఐఏఎస్ అధికారులు,ఇతర విభాగాల అధికారులు,సిబ్బందికి ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ మరియు ఇనీషియేటివ్స్,మెడిటేషన్ పై శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది.శిక్షణా కార్యక్రమంలో మెడిటేషన్ ఇతర ప్రక్రియలు వల్ల కలిగే ప్రయోజనాలు వాటిని ఆచరించాల్సిన విధానాలపై ఆయన వివరిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల తమ ఆశ్రమాన్ని సందర్శించిన పిదప వారి విజ్ఞప్తి మేరకు ఇక్కడ ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దాజీ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు,శాఖాధిపతులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



విజయవాడ, లక్ష్యం న్యూస్ :స్థానిక ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్థులో గల సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం తెలిపారు. ఉద్యోగులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం వంటి విలువలను క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడేలా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే శాంతి, సమాధానాలకు నిదర్శనం అని అన్నారు. ప్రపంచ ఐకమత్యానికి క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో శాఖ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ సందేశాలు, శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, తిరుపాలయ్య, ఎస్ వీ మోహనరావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, పీఆర్వోలు, సూపరిండెంట్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెక్రటేరియట్-2026 కేలెండర్, డైరీ

## ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి )

2026 సంవత్సర క్యాలెండర్ను చక్కగా డిజైన్ చేశారని సీఎం అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ గురించి ఈ క్యాలెండర్ గొప్ప సందేశాన్ని ఇస్తోందని, అలాగే వాతావరణ మార్పుతో కలిగే పరిణామాలనూ వివరిస్తోందని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు, ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారు.

**అమరావతి లక్ష్యం న్యూస్**

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమక్షంలో ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో 2026 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు.
- జీవ వైవిధ్యం-ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్తో క్యాలెండర్ రూపొందించిన అసెంబ్లీ సెక్రటేరియట్
- ఏపీలోని ప్రకృతి సంపద, కళలు, సంప్రదాయాలు, ఆధునిక సాంకేతికతలకు అద్దం పట్టేలా కొత్త సంవత్సరం క్యాలెండర్ రూపొందించిన అసెంబ్లీ సెక్రటేరియట్.
- ఏపీలో ఉన్న వివిధ వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించేలా నూతన సంవత్సర క్యాలెండర్ రూపకల్పన
- సాంప్రదాయ కలంకారీ కళాశైలిలో క్యాలెండర్లోని చిత్రాలు వచ్చేలా డిజైన్ చేయించిన శాసన సచివాలయం.
- ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య వారసత్వాన్ని, సీఎం ఆలోచనలను చాటిచెప్పేలా 2026 క్యాలెండర్
- 2026 సంవత్సరానికి చెందిన క్యాలెండర్ ను చక్కగా డిజైన్ చేశారన్న సీఎం చంద్రబాబు.
- ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించిన ముఖ్యమంత్రి
- క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు
- కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్

# పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిత్యం కష్టపడుతున్నారు.

(మొదటిపేజీ తరువాయి )

మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో పదాలు వేల పైన టీచర్లను నియమించడం జరిగిందన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా రాష్టానికి కళ్ళుగా పనిచేసే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారు. మధ్యాహ్న భోజన పథకం డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో నాణ్యతమైన భోజనం పిల్లలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టే విధంగా విద్యాశాఖ మంత్రి పని చేస్తున్నారు, పిల్లలు ఇష్టముతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే వాళ్ళ తల్లిదండ్రులకు జిల్లాకు రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరం క్రితం మెగా పేరెంట్స్ మీటింగ్ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారంగా పాఠశాల భవనం పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థుల కోసం వందరోజుల ప్రణాళికతో అందరు పాస్ అయ్యే విధంగా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొందన్నారు. నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్ట్రానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో అవసరం ఉందన్నారు. ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. 2014 – 19 సంవత్సర మధ్యలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పునాదులు వేసిన పాఠశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి 1. 48.80 కోట్లు విధులు మంజూరు చేయడం, పీఎం శ్రీ ద్వారా 64.70 లక్షలు నిధులు మంజూరు కావడంతో సంవత్సరంలోగా భవనాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఈ ఒక సంవత్సరం కాలంలోనే బాపట్ల జిల్లాలో ఏడు నియోజకవర్గ కంటే బాపట్ల నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున పాఠశాల భవ నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉన్నారు. రాష్ట్రంలోనే మన పాఠశాలకు అత్యంత ప్రాచీన చరిత్ర కలిగి ఉందని. ఈ పాఠశాలలో చదివిన ఎందరో ఉన్నత స్థాయిలో వున్నారు. ఇప్పటి పిల్లలు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి ఇష్టముతో చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. పి ఎం శ్రీ ద్వారా ఏర్పాటు చేసే పాఠశాలలో అన్ని రకాల మౌళికలు సదుపాయాలు కల్పించడంతో పాటు రూ.10 లక్షల తో కంప్యూటర్ లాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని. నేటి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్న సస్తాయి చేరాలని విద్యార్థుల కు చూచించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాటశాల విద్యార్థుల కు 5 వేల నోట్ బుక్స్ ను జిల్లా కలెక్టర్, మంత్రి,యం పి ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థుల కు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ రాజశేఖర్ బాబు,శివ నారాయణ, ఆర్డీఓ పి.గ్లోరియా, డి ఈ ఓ.డి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహాశీల్దార్ షేక్ సలీమా, పాఠశాల టీచర్లు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి )

ఈమేరకు సమీక్ష నుంచే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కన్వీనర్ తో ముఖ్యమంత్రి మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలని సీఎం బ్యాంకర్లను ఆదేశించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి చేసే కొనుగోళ్లలో మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు.

**మామిడి రైతులకు ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగిస్తే చర్యలు**

ఆర్ధిక కష్టాలు ఉన్నా మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం రూ.184 కోట్లను రాయితీగా చెల్లింపులు చేసిందని.. ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా కేజీకి రూ.4 చొప్పున అదనపు ధర చెల్లిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల పట్ల ఉదారంగా ఉండాలని సీఎం కోరారు. రైతులను కాపాడుకోవాలనే మామిడికి అదనంగా రూ.4 ధర చెల్లిస్తుంటే కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టుగా తన దృష్టికి వచ్చిందని... ఇలాంటి చర్యల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు వ్యక్తులు, కొన్ని ప్రాసెసింగ్ యూనిట్ల వల్ల రైతులకు ఇబ్బందులు రాకూడదని.. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులకు కలిగిన ఇబ్బందులను 10 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో మామిడికి ధరలేక మార్కెట్లో ఉన్న ధరకే అక్కడి రైతులు విక్రయించుకోవాల్సి వస్తుందని... అందుకే ఏపీలోని మామిడి రైతులను కాపాడుకునేలా ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని అన్నారు. తోతాపురి మామిడి రైతులకు ప్రయోజనం కలిగించేలా మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకువచ్చి ఓ ఎకోసిస్టంను తయారు చేస్తామని సీఎం అన్నారు. జనవరిలో ఉద్యాన ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించాలని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖను ఆదేశించారు. ప్రస్తుతం పండ్ల ఉత్పత్తిలో దేశంలో ఏపీ నెంబర్ 1 గా ఉందని.. ప్రపంచంలోనే అత్యుత్తమ పండ్ల ఉత్పత్తి కేంద్రంగా ప్రకాశం సహా రాయలసీమ జిల్లాలు తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటిపేజీ తరువాయి )

**- దివ్యాంగులకు త్వరలో ఉచితంగా త్రిచక్ర మోటార్ వాహనాలు**
**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**- దివ్యాంగులకు 7 వరాలు ప్రకటించినందుకు గానూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి డీఎస్ బీవీ స్వామికి దివ్యాంగుల కృతజ్ఞతలు**
**అమరావతి / వెలగపూడి సచివాలయం, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రి డీఎస్ బీవీ స్వామిని దివ్యాంగులు కలిసి....ఇటీవల దివ్యాంగులకు 7 వరాలు (ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అమరావతిలో దివ్యాంగ్ భవన్, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, క్రీడలకు ప్రోత్సాహం,ప్రత్యేక ఆర్ధిక సబ్సిడీలు, బహుళ అంతస్తుల ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టులలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, వైద్య, సామాజిక భద్రత) ప్రకటించినందుకు గానూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.6 పింఛన్ ఇస్తున్నాం. దివ్యాంగులకు ఉచితంగా త్వరలో త్రీ వీలర్స్ (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందిస్తాం. రూ.17.50 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 10 మంది చొప్పున 1,750 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందిస్తాం. దివ్యాంగుల కోసం విశాఖలో రూ. 200 కోట్లకు పారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తున్నాం. దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు నాయుడు అన్ని విధాల అండగా

# ఈవీ బస్సు 'పల్లె వెలుగు' అయినా ఏసీనే

(మొదటిపేజీ తరువాయి )

- వచ్చే ఏడాది కొత్తగా 1,450 ఎలక్ట్రిక్ బస్సులులి
- కేంద్రం నుంచి రానున్న మరో 1,050 ఈవీలులి
- పుష్కరాల కోసం గోదావరి జిల్లాల్లో ముందుగా ఛార్జింగ్ స్టేషన్లు
-ఏపీఎస్ ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్దేశంలి

**అమరావతి, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశ పెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని...వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్పై సచివాలయంలో మంగళవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదేళ్లలో 8,819 డీజిల్ బస్సుల స్థానంలో ఈవీ బస్సులను ప్రవేశ పెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇంకా 8 ఏళ్ల కన్నా ఎక్కువ కాల పరిమితి ఉన్న బస్సులను ఈవీలుగా మార్చిడి చేయాలని నిర్దేశించారు. ప్రయాణికుల అవసరాలు తీర్చేలా, సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. స్త్రీ శక్తి %-% మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకి తగినట్టుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

**పర్యావరణహితంగా ప్రజా రవాణా**

రాష్ట్రంలో పర్యావరణహితమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈవీ బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి దశలవారీగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సీఎన్జీ బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు. దీంతో కాలుష్యం తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. అలాగే ఈ బస్సుల మెయింటెనెన్స్ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించాలన్నారు. స్వయం సమృద్ధి సాధించేలా... రైల్వే శాఖ తరహాలో ఏపీఎస్ఆర్టీసీ కార్గో రవాణాపై మరింత దృష్టి పెట్టాలన్నారు. అన్ని బస్ స్టేషన్లకు వాణిజ్యపరంగా మరింత ఆదాయం వచ్చేలా ఆలోచన చేయాలన్నారు. మరోవైపు పీఎం – ఈ బస్ సేవా పథకం కింద 750 ఈ-బస్సులు రాష్ట్రానికి అందిస్తోందని, అలాగే తిరుమల%-%తిరుపతికి మరో 300 ఈ-బస్సులు ఇచ్చేందుకు కూడా కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించదని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు%-%వెల్లూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సీఎన్జీగా మార్చే పైలట్ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతమైందని అధికారులు చెప్పారు.

# సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026 పోస్టర్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి )

సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాకెట్ తయారీ పోటీలు
జనవరి 22 నుంచి 24 వరకు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఫైనల్స్

అమరావతి,లక్ష్యం న్యూస్ విద్యార్థులు, కాలేజీ యువతలో రాకెట్ల తయారీ నైపుణ్యాలను వెలికి తీసేలా సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ పోటీలను రాష్ట్రప్రభుత్వం నిర్వహించనుంది. దీనికి సంబంధించి సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2%ఖ%26 పోస్టర్ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఫైనల్స్ జరగనున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్ను సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా, పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. కాలేజీ స్థాయిలో కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయిలో హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కెమికల్ రాకెట్రీ విభాగంలో 16 ఏళ్లకు పైబడిన వారు, హైడ్రో రాకెట్రీ విభాగంలో 6 నుంచి 12 ఏళ్ల మధ్య వయసున్న వారు పాల్గొననున్నారని తెలిపారు. కళాశాల యువత,తో పాటు పాఠశాల విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల్ని, ఆలోచనల్ని వెలికి తీసేలా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తెలియచేసింది. రిజిస్ట్రేషన్ల కోసం ఏపీ సైన్స్ సిటీ డాట్ గవ్ డాట్ ఇన్ రాకెట్రీ ఛాలెంజ్( http://www.sciencecity.ap.gov.in/rocketry_challenge.aspx )వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేసింది.

# గుంతలు లేని రోడ్లుగా ఏపీని తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యం.

(మొదటిపేజీ తరువాయి )

– జనవరి ఆఖరుకల్లా రహదారుల మరమత్తులు పూర్తి చేస్తాము.
– మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానించే 85 రహదారులు పురోగతిలో ఉన్నాయి.
–పీపీపీ, హైబ్రిడ్ ఆన్యుటీ పద్ధతులలో స్టేట్ హైవేస్ అభివృద్ధికి ప్రణాళికలు
– బి.సి. జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి

అమరావతి, డిసెంబర్ 23 : లక్ష్యం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 10,294 కి.మీ.రహదారుల మరమత్తులు, అభివృద్ధికి రూ.3వేల కోట్లు మంజూరు చేసిందని రాష్ట్ర ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్టేట్ హైవేలు, జిల్లాల, మండలాల రహదారుల మరమత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇటీవల వచ్చిన తుఫాన్ ల దెబ్బకు మరికొన్ని రహదారులు మరమత్తులకు గురయ్యాయని, వాటిని సైతం త్వరలోనే పూర్తి చేసి ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉండే రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రహదారుల నిర్మాణం, మరమత్తులకు అధిక ప్రాధాన్యత కల్పించిందని, ఇందుకోసం అవసరమైన నిధులను విడుదల చేయడం జరిగిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో గుంతలు లేని రాష్ట్రంగా తయారు చేయడానికి మిషన్ పాట్ హోల్ లో భాగంగా 2024–25 సంవత్సరానికి గాను 20,060 కి.మీ రోడ్ల పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. మరమత్తులు నిమిత్తం రూ. 861 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఇక 2025–26లో, భారీ వర్షాలు, అధిక వర్షాలు, 'మొంథా', 'డిట్వా' తుఫానుల కారణంగా రోడ్లు మరింత దెబ్బతిన్నాయన్నారు. ఈ రోడ్లన్నింటినీ మరమ్మతు చేయడానికి, ఈ సంవత్సరం ఇప్పటివరకు 6035 కి.మీ మేర రోడ్లను మెరుగుపరచడానికి మరియు పునరుద్ధరించడానికి ప్రభుత్వం రూ. 2500 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. అంతేకాకుండా 4259 కి.మీ మేర %వీణ=% మరియు రాష్ట్ర రహదారులపై మరమ్మతులు చేయడానికి ఆర్థిక శాఖకు మరో రూ. 500 కోట్ల ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఇందులో భాగంగా నాబార్డ్ (%చీూదీూ=ఱ%) సహాయం కింద 191 %వీణ=% రోడ్లను (1250 కి.మీ పనులు) మెరుగుపరచడానికి రూ. 400 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ పనులన్నింటికీ టెండర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు ఇప్పటికే 52 పనులు పూర్తి చేయగా, 132 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. ఇక రాష్ట్ర రహదారుల ప్రణాళిక క్రింద 856 కి.మీ. మేర అభివృద్ధి చేయడానికి రూ. 400 కోట్ల అంచనా వ్యయంతో 139 పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించగా ఇప్పటి వరకు 6 పనులు పూర్తయ్యాయని, 113 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. MDR ప్లాన్ కింద, 536 కి.మీ. మేర మెరుగుపరచడానికి 86 పనులు సుమారు రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా, వీటిలో 2 పనులు పూర్తయ్యాయని, 78 పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పనులన్నీ మార్చి 2026 నాటికి పూర్తిచేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా అదనపు ప్రణాళిక కింద 166 %వీణ=% పనులకు రూ. 600 కోట్లు, 108 %వాఎ% (రాష్ట్ర రహదారి) పనులకు రూ. 400 కోట్లు మంజూరు చేశామన్నారు. వీటిలో 161 పనులు కాంట్రాక్టర్లకు అప్పగించగా మిగిలిన పనులు టెండర్లు ఈనెలాఖరు లోపు పిలుస్తామన్నారు. ఈ పనులన్నీ 2026 మే నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. అలాగే %జ=ఖీ, చీణదీ, ూణవీఖీ% మరియు ప్లాన్ వర్క్స్ లు చేయబడిన మరియు దెబ్బతిన్న పనులను మెరుగుపరచడానికి ప్రభుత్వం రూ. 500 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. వీటిలో, 607 కి.మీ మేర మెరుగుపరచడానికి 106 రద్దు చేయబడిన పనులకు రూ. 276.58 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పనులు జూన్ 2026 నాటికి పూర్తిచేస్తామన్నారు. అలాగే 647 కి.మీ రోడ్లను మెరుగుపరచడానికి రూ. 205.12 కోట్లతో 126 పనులు గుర్తించామని, ఈ పనులకు త్వరలోనే పరిపాలనా అనుమతి ఇస్తామన్నారు. అంతేకాకుండా 4259 కి.మీ మేర మెరుగుపరచడానికి 866 పనులకు రూ. 500 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు సమర్పించామన్నారు. అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. %చీణదీ% కింద, గ్రామాలను మండల కేంద్రాలు మరియు జిల్లా కేంద్రాలతో అనుసంధానించడానికి 85 రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయని, 682 కి.మీ. రహదారులను సింగిల్ లేన్ నుండి 2 లేన్‌కు విస్తరిస్తున్నామన్నారు. వీటిలో ఇప్పటి వరకు 236 కి.మీ పూర్తయ్యాయని తెలిపారు. %జ=ఖీ% రోడ్డు స్కీమ్ క్రింద 53 పనులు, 703 కి. మీ. మేర సుమారు రూ. 882 కోట్ల విలువైన పనులు పురోగతిలో వున్నాయన్నారు.

**రహదారులు – అభివృద్ధి – పి.పి.పి (%PPP%) / బి.ఓ.టి (BOT) పద్ధతి**

మన రాష్ట్రంలో 12,653 కి.మీ రాష్ట్ర రహదారులు ఉన్నాయని, సగటున ప్రతి సంవత్సరం 5% వృద్ధి రేటుతో వాహనముల సంఖ్య పెరుగుతున్నాయని, వాహనముల రద్దీని అనుసరించి రహదారుల విస్తరణ, అభివృద్ధి మరియు నిర్వహణ చేయవలసిన అవసరముందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ చేపట్టకపోతే వాహనముల సగటు వేగం తగ్గడంతో పాటు, ప్రమాదములు ఎక్కువగా జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని, అందుకనే రద్దీ ఎక్కువగా ఉన్న 20 రాష్ట్ర రహదారులను గుర్తించి, వాటిని 4 లేన్లుగా / రెండు లేన్ల హార్డ్ షోల్డర్స్ గా వెడల్పు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పీపీపీ పద్ధతిలో రహదారుల విస్తరణ చేయాలన్న ఆలోచన ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. కేంద్రం సైతం ఇదే పద్ధతిలో రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులు చేయడుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన 20 రహదారులలో సర్వే నిర్వహించి, 40% వరకు 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' కు అర్హత కలిగిన 709 కి. మీ. పొడవైన 12 రహదారులను గుర్తించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 40% వరకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఉన్న రహదారుల విస్తరణకు 20% శాతం నిధులను కేటాయిస్తుందని తెలిపారు. ఇందుకు గాను భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్ కు అవసరమయిన నిధులను మరియు మిగిలిన 20% వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ 12 రహదారుల విస్తరణకు అంచనా విలువ రూ.5,894 కోట్ల రూపాయలు కాగా, రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ మరియు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కొరకు రూ.3,292 కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసివస్తుందన్నారు.

**టోల్ విధానం – అపోహలు మరియు వాస్తవాలు**

రహదారి టోల్ విధించడం అంటే సామాన్య ప్రజలను దోచుకోవడం అనే దుష్ప్రచారం జరుగుచున్నదని ఇందులో ఎంత మాత్రం వాస్తవం లేదని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. రహదారులపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, త్రిచక్ర వాహనదారులు (ఆటోలు) మరియు వ్యవసాయం కోసం ఉపయోగించే ట్రాక్టర్లకు ఎటువంటి టోల్ ఉండదని నొక్కి వక్కాణించారు. అంటే సామాన్య ప్రజలకు టోల్ వర్తించదని, కేవలం నాలుగు చక్రాల వాహనములు (కార్లు, జీపులు) మరియు సరకుల రవాణాకు ఉపయోగించే లారీలకు మాత్రమే టోల్ వర్తిస్తుందని వివరించారు. ఆన్యుటీ పద్ధతిలో రహదారి అభివృద్ధి పనులు మొట్టమొదటగా రాష్ట్రంలో 2008–09వ సంవత్సరంలో చేపట్టి, కడప జిల్లాలో 203 కి.మీ రహదారులను 9 ప్యాకేజీలుగా విభజించి చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో 2023 సంవత్సరాలలో ఆన్యుటీ విధానంలో 8 ప్యాకేజీ పనులకు 535.30 కోట్లతో అభివృద్ధి చేయడానికి పరిపాలన అనుమతులను ఇచ్చి, టెండర్లు కూడా పిలవడం జరిగిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇటీవల కాలంలో కేంద్రం జాతీయ రహదారులను 'హైబ్రిడ్–ఆన్యుటీ' (%ఎఎతీఱఎ ూఅఅబఱ్ఎ%) పద్ధతిలో చేపడుతుందన్నారు. రాష్ట్ర రహదారుల విస్తరణకు ఉత్తమ పద్ధతి అనుసరించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రజలకు భారం లేకుండా ఉండేవిధంగా టోల్ ఫీజులు ఉంటాయని తెలిపారు. గుంటూరు– తుళ్లూరు రహదారి నిర్మాణానికి రూ. 8.5 కోట్లు కేటాయించామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. రూ. 3వేల కోట్లతో చేస్తున్న రహదారుల పనులకు ఇప్పటికే 85 శాతం టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఈ పనుల పర్యవేక్షణకు రెండు జిల్లాలకు ఒక చీఫ్ ఇంజనీర్ పర్యవేక్షణ చేసే విధంగా ఆదేశాలు ఇచ్చామన్నారు.

## రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ను కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.

విజయవాడ,23.12.2025. లక్ష్యం న్యూస్

ఎమ్.ఆర్.పి.ఎస్. నాయకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంగళవారం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ప్రాంగణం, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ బ్లాక్ లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యాలయంలో గౌరవ చైర్మన్ శ్రీ కె.ఎస్. జవహర్, సెక్రటరీ ఎస్. చిన్న రాముడును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సమావేశంలో మంద కృష్ణ మాదిగ ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆంధ్ర రాష్ట్ర విభజన అనంతరం బేడ, బుడగ జంగం కులాలను దళితుల జాబితా నుండి విడదీయడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను వివరించారు. గతంలో ప్రత్యేక కమిషన్లు వేసినప్పటికీ ఈ సమస్యకు సరైన పరిష్కారం లభించలేదని, కమిషన్ చొరవ తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన కమిషన్, ఈ విషయంలో మంద కృష్ణ మాదిగ కూడా తమ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేసింది.తాడికొండ నియోజకవర్గం, గరికపాడు గ్రామానికి చెందిన దళితుల భూముల ఆక్రమణ గురించి ప్రస్తావించారు. షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు కేటాయించిన 1.30 సెంట్ల భూమి, అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో ఖాళీ చేసిన తరుణంలో ఆక్రమణకు గురైందని తెలిపారు. ఈ విషయంలో కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని, బాధిత లబ్ధిదారులకు తిరిగి భూమిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.?ఈ కార్యక్రమంలో కమిషన్ ఉన్నతాధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆప్కోలో భారీ డిస్కౌంట్ అమ్మకాలు



– రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
– 60, 50, 40 శాతాలపై చేనేత వస్త్రాల డిస్కౌంట్ అమ్మకాలు
– గుంటూరు, మంగళగిరిలోని యర్రబాలెంలో 60 శాతం డిస్కౌంట్ పై ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు
– 50 శాతంపై విజయవాడలోని ఆప్కో మెగా షో రూమ్ లో అమ్మకాలు
– మిగిలిన అన్ని ఆప్కో షో రూమ్ ల్లోనూ 40 శాతంపై అమ్మకాలు
– 26 నుంచి తిరుపతిలో చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం
– రెండ్రోజుల్లోగా సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోళ్లు ప్రారంభం : మంత్రి సవిత

తాడేపల్లి/అమరావతి లక్ష్యం న్యూస్

రానున్న సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని ఆప్కో షో రూమ్ ల్లో భారీ డిస్కౌంట్ అమ్మకాలు చేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 60, 50, 40 శాతాల డిస్కౌంట్ ల పై చేనేత వస్త్రాలను విక్రయించనున్నామని, ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తిరుమల వెంకన్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా తిరుపతిలో చేనేత బజార్ నిర్వహించనున్నామన్నారు. మరో రెండ్రోజుల్లో చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాలను కొనుగోలు చేయనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో చేనేత, జౌళి శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మెగా క్లస్టర్ల ఏర్పాటు, గడిచిన మూడు నెలల్లో ఆప్కో అమ్మకాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న సంక్రాంతి దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 60 శాతం డిస్కౌంట్ అమ్మకాలపై గుంటూరులోని చేనేత ఏడీ కార్యాలయ ఆవరణలోనూ, మంగళగిరిలోని యర్రబాలెంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. విజయవాడలోని ఆప్కో మెగా షో రూమ్ లో 50 శాతం డిస్కౌంట్ అమ్మకాలు చేయనున్నామన్నారు. ఈ నెల 29వ తేదీ నుంచి ప్రత్యేక డిస్కౌంట్ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని ఆప్కో షో రూమ్ ల్లో 40 శాతంపై డిస్కౌంట్ అమ్మకాలు సంక్రాంతి వరకూ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రానున్న సంక్రాంతి నేపథ్యంలో ఆప్కో షో రూమ్ ల్లో డిస్కౌంట్ అమ్మకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. తెలుగువారి పెద్ద పండుగను సంప్రదాయరీతిలో జరుపుకోవాలని, ఇంటిల్లపాది చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత కోరారు.

**రెండ్రోజుల్లోగా సహకార సంఘాల నుంచి కొనుగోళ్లు**

మరో రెండ్రోజుల్లో రాష్ట్రంలో ఉన్న చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలు ప్రారంభించాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షో రూమ్ ల్లో వినియోగదారుల నుంచి డిమాండ్ ఉన్న వస్త్రాలను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. నిర్ణీత గడువును నిర్దేశించుకుని ఈ కొనుగోళ్లు ముగించాలన్నారు. సహకార సంఘాల నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలను నేరుగా ఆప్కో షో రూమ్ లకు తరలించాలన్నారు.

రూ.99.60 కోట్ల ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురండి...

ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ కు రూ.38.31 కోట్లు, పిఠాపురం స్పెషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు రూ.15.11 కోట్లు, మంగళగిరి హ్యాండ్లూమ్ పార్క్ కు రూ.22.36 కోట్లు, అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటుకు రూ.15 కోట్లు, 30 ఆప్కో షో రూమ్ ల అభివృద్ధికి రూ.8.82 కోట్లతో ప్రపోజల్స్ ను కేంద్రానికి పంపినట్లు చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తెలిపారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, నేషనల్ హ్యాండ్లూమ్ డవలప్ మెంట్ ప్రొగ్రాం కింద కేంద్రానికి పంపించిన రూ.99.60 కోట్ల విలువైన ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు వచ్చేలా కృషి చేయాలని అధికారులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

**26 నుంచి తిరుపతిలో చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం**

రానున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా తిరుమలకు లక్షలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో చేనేత ఎగ్జిబిషన్ ను ఈ నెల 26 నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. వచ్చే నెల ఏడో తేదీ వరకూ తిరుపతిలోని డీపీఆర్ కన్వన్షెన్ హాల్లో నిర్వహించే చేనేత ఎగ్జిబిషన్ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణిని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రధాన నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో చేనేత, జౌళి శాఖాధికారులు పాల్గొన్నారు.

## నాలుగు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లతో ఆంధ్రప్రదేశ్ డిస్కమ్‌ల పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్






**–రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో కుదిరిన ఒప్పందం**

అమరావతి, డిశంబరు 23:లక్ష్యం న్యూస్ రాష్ట్రంలోని ప్రముఖ మున్సిఫాలిటీ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను ఇందనంగా మారుస్తూ శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలు మున్సిఫల్ ప్రాంతాల్లో స్థాపించబడనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ (%ూూూ%) రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి, వాటిని ఇంధనంగా మార్చే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాల శుభ్రత, పునరుత్పత్తి శక్తి వనరుల అభివృద్ధి సాధనకు వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నాయి అని అన్నారు.

ఈ ఒప్పందాల ప్రకారం నెల్లూరు, కడప, కర్నూలు ప్లాంట్లకు %ూూూణజూ%తో, కాకినాడ ప్లాంట్‌కు %ూజూణ–జూ%తో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదిరాయన్నారు. డిస్కంల తరఫున ఆంధ్రప్రదేశ్ పవర్ పర్చేజ్ కోఆర్డినేషన్ కమిటీ (%ూూజజ%) మరియు ప్రభుత్వం తరఫున స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ సమన్వయం చేపట్టాయన్నారు. ఈ ప్లాంట్లు జిందాల్ మరియు ఆంటోని లారా కంపెనీల ఆధ్వర్యంలో నిర్మాణం మరియు నిర్వహణ జరుగనున్నాయన్నారు. కాకినాడ (రామేశ్వరం) లోని 21 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 957 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థ్యంతో 15 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును మరియు నెల్లూరు (దొంతాలి)లో 9 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 604 టన్నులు వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థ్యంతో 12 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును జిందాల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కడప (కొలుములపల్లి) లో 18 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విదంగా 781 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థ్యంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును మరియు కర్నూలు (గార్వేయపురం) లో 13 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 751 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థ్యంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టను ఆంటోని లారా కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నాలుగు ప్లాంట్లు ప్రతి రోజూ సుమారు 3,093 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయనున్నాయన్నారు. టెండర్ల దశలో విజయవాడ, తిరుపతి ప్లాంట్లు 1600 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నాయన్నారు. ఇప్పటికే గుంటూరు, విశాఖపట్నం లలో ఆపరేషన్ లో ఉన్న ప్లాంట్ల ద్వారా 2800 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయడం జరుగుచున్నదని, తద్వారా 35 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ఈ ఎనిమిది ప్లాంట్లు కలిపి 7,493 టన్నుల చెత్తను శక్తిగా మారుస్తూ 119 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్త ఈ ఏడాది అక్టోబరు 2 కల్లా పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజూ సేకరించబడే చెత్తను ఎప్పటి కప్పుడు ప్రాసెస్ చేసి ఇంధనంగా మార్చే ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందాలు కురుర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో %చీ=జుణజూూ వీణ% శ్రీ ఎం. కమలాకర్ బాబు, %ూూజజ% చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ డి. రాజేంద్ర ప్రసాద్, %ూూణజూ% చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ బి. ఉమాపతి, %జూణజూ% చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎల్. మహేంద్రనాథ్, %ూజజ% జనరల్ మేనేజర్ శ్రీ పి. ప్రభాకర్, జిందాల్ వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ అధ్యక్షుడు శ్రీ ఎం.వి. చారి మరియు ఆంటోని లారా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎన్. నారాయణరావు పాల్గొన్నారు.

## వరదనీటిని వాటాగా లెక్కేస్తే నష్టపోతాం

**- జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్**




నరసరావు పేట, డిసెంబరు 23 లక్ష్యం న్యూస్

వరదల సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి వదిలిన నీటిని సైతం కృష్ణా జలాల్లో వినియోగించుకున్న నీటిగా లెక్కించడం వల్ల రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నీటిని కోల్పోవాల్సి వస్తోందని జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభిప్రాయపడ్డారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద బాబు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, భాష్యం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటిపై రైతుల నుంచి పన్నులు వసూలు చేసి కాల్వల నిర్వహణ మెరుగుపరచాలన్నారు. ఎత్తిపోతల పథకాలు మెరుగ్గా నిర్వహించేందుకు మొబైల్ లిఫ్ట్ పరికరాలు, నూతన ట్రాన్స్ ఫార్మర్లపై ప్రతిపాదనలు పంపాలన్నారు.

కాల్వల్లో సీపేజీ ద్వారా నీరు నష్టపోకుండా నివారించేందుకు డిజాస్టర్ మేనేజ్ మెంట్ నిధులు వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రూ.60 లక్షల వరకూ డిజాస్టర్ మేనేజ్ మెంట్ నిధులు మంజూరు చేసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.

# ఆర్మీ అమ్ముల పొదిలోకి ఆత్మాహుతి డ్రోన్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23, లక్ష్యం న్యూస్

పహల్గాం ఉగ్రదాడి.. 26 మంది యాత్రీకుల కాల్చివేత.. తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో మన సైనిక శక్తి పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలకు తెలిసిపోయింది. భారత సైన్యం జరిపిన మెరుపు దాడి.. పాకిస్తాన్ డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనడం చూపిన ప్రపంచ దేశాలు షాక్ అయ్యాయి. ఇదే సమయలో మనకు మిత్రులు ఎవరు.. శత్రువులు ఎవరు అన్నది నిర్ధారణ అయింది. దీంతో మనం మరింత సమర్థవంతంగా, శక్తివంతంగా కావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలో కేంద్రం ఇప్పటికే ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సరికొత్త ఆయుధాలు రూపొందిస్తోంది. విదేశాల నుంచి కూడా సరికొత్త టెక్నాలజీ ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. తాజాగా 850 ఆత్మాహుతి డ్రోన్ల కొనుగోలు తుది దశకు చేరింది. డిసెంబర్ చివర్లో రక్షణ మంత్రిత్వ శాఖ సమావేశంలో ఆమోదం లభించనుంది. పహల్గాం దాడి తర్వాత అప్రమత్తత పెరిగిన సందర్భంలో, ఈ డ్రోన్లు ప్రాణనష్టం లేకుండా శత్రు లక్ష్యాలను నిర్మూలిస్తాయి. భవిష్యత్తులో 30 వేల డ్రోన్ల సమకూర్జన ప్రణాళికలో ఇది మొదటి దశ.నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరీస్ అభివృద్ధి చేసిన ఈ డ్రోన్లు 1,000 కి.మీ. దూరం ఎగురుతాయి. రాడార్‌లకు తప్పిపోయి లక్ష్యాలను ధ్వంసం చేస్తాయి. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో ఇలాంటి ఆయుధాలు ప్రధాన పాత్ర పోషించాయి. రెండామూల ప్రపంచ యుద్ధంలో జపాన్ కామికాజే విమానాల్లా ఈ డ్రోన్లు పనిచేస్తాయి.పదాతి దళం ప్రతి ప్లాటూన్‌కు 10 డ్రోన్లతో 'అశనీ' దళాలు ఏర్పాటు చేయనుంది. గుంపుగా ప్రయోగిస్తూ కొన్ని నిఘా చేస్తూ, మిగతావి దాడి చేస్తాయి. పేలుడు పదార్థాలు మోసుకెళ్లి రాడార్‌లకు తప్పుకుని దాడి చేస్తాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమెంగ్ రంగంలో సైన్యం ప్రయోగాత్మక పరీక్షలు పూర్తి చేసింది. క్రమంగా వాయుసేన, నౌకాదళాల్లోకి తీసుకువస్తారు.ఏప్రిల్ 22 పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్ డ్రోన్లు ప్రయోగించింది. భారత్ వాటిని అడ్డుకున్నప్పటికీ, భవిష్యత్ ముప్పులను ఎదుర్కొనేందుకు డ్రోన్ శక్తి పెంచుకుంటోంది.

# పెదవడ్లపూడిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ఈర్ష్యా-ద్వేషాలకు దూరంగా శాంతి మార్గం వైపు నడవాలిపాపులను క్షమించమని బోధించిన క్రీస్తు సందేశం నిత్యమైనది



**మంగళగిరి డిసెంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

ప్రపంచానికి వెలుగైన యేసు క్రీస్తు ప్రేమ సందేశంపెదవడ్లపూడి గ్రామంలోని ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ (ఏఈఎల్) చర్చిలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత భక్తి భావాన్ని చేకూర్చారు....ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై కేక్ కటింగ్ నిర్వహించి, సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ సమాజంలో ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించే మహత్తర పండుగ అని అన్నారు.ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ వంటి శాశ్వత విలువలను అందించిన యేసు క్రీస్తు సందేశం ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకమని ఆయన అన్నారు. క్రీస్తు బోధనలు, ఆయన చూపిన జీవన బాటను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం బలిదానాలకు కూడా వెనుకాడని క్రీస్తు గొప్పతనం నుంచి సమాజమంతా స్ఫూర్తి పొందాలన్నారు. శాంతి మార్గాన్ని అనుసరిస్తూ ప్రేమ తత్వాన్ని పెంపొందించుకోవాలని, ఈర్ష్యా-ద్వేషాలకు దూరంగా ఉండాలని సూచించారు. పాపులను సైతం క్షమించాలని బైబిల్ బోధిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో పాస్టర్ రేవరెండ్ జాకబ్ గగారిన్ ముఖ్య ఉపదేశకుడిగా పాల్గొని యేసుక్రీస్తు జననం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసుక్రీస్తు జననం మానవాళికి ప్రేమ, కరుణ, త్యాగం, శాంతి సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర సోదరభావంతో, మానవత్వ విలువలను పాటిస్తూ జీవించాలని ఆయన సూచించారు...వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, స్తుతి గీతాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. సండే స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ సందేశాత్మక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్, డెలిగేట్ సంఘ పెద్దలు, పీసీసీ యూత్ సభ్యులు, సండే స్కూల్ ఉపాధ్యాయులు, సంఘస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**50 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరో 50 లక్షల పనులు కూడా పూర్తి చేస్తాం**

ఎస్సీ వర్గాల చిరకాల కోరికను నెరవేర్చే దిశగా మంత్రి నారా లోకేష్ కీలక దిశా గా అడుగులు వేశారని జవ్వాది కిరణ్ తెలిపారు.. రూ.50 లక్షల వ్యయంతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఇప్పటికే ప్రారంభించగా, ప్రస్తుతం అవి నిర్మాణ దశలో కొనసాగుతున్నాయి. మిగిలిన మరో రూ.50 లక్షల విలువైన అభివృద్ధి పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని జవ్వాది తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ పూర్తయితే ఎస్సీ వర్గాలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగకరంగా మారనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థ కు కేటాయించిన భూమిలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**

జిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ గుడివాడ నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ వెనిగళ్ళ రాము గుడివాడ లోని వికేఆర్ విఎన్ఆర్ కళాశాల సమీపంలో అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు కేటాయించిన భూమిలో శంకుస్థాపన కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న దృశ్యం

# నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర ను సన్మానించిన పనబాక భూలక్ష్మి.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )డిసెంబర్- 23**

నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర,జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి లను నెల్లూరు పార్లమెంటు టిడిపి మహిళా అధ్యక్షురాలు,విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యురాలు పనబాక భూలక్ష్మి ఘనంగా సన్మానించారు. మంగళవారం నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీద రవిచంద్ర చేజర్ల వెంకటేశ్వర్లను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర,చేజర్ల వెంకటేశ్వర్లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది,నెల్లూరు డిస్ట్రిక్ట్ కోర్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ టిడిపి నాయకులు పనబాక గంగరాజు,కుదిరి రవి,రాయపు హరి లు బీద రవిచంద్ర చేజర్ల వెంకటేశ్వర్లను సన్మానించారు.

# పాముల బెడదపైలక్ష్యం వార్తకు స్పందన.

## మున్సిపల్ కమిషనర్ జాగారపు అప్పలనాయుడుకు ఉడా కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు

**తెనాలి డిసెంబరు 23 (లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో)**

"ఉడా కాలనీలో పాముల బెడద "అనే శీర్షిక తో ఈనెల 19వ తేదీన ప్రచురితమైన వార్తకు, తెనాలి మున్సిపల్ యంత్రాంగం మంగళవారం చర్యలు చేపట్టింది. స్థానిక చెంచుపేట, ఉడా కాలనీలో వివేక స్కూల్ సమీపంలో కాళీ ప్లాట్లలో ముళ్లతుప్పలు పెరిగి, విష సర్పాలకు ఆవాసాలుగా మారిపోయాయి. పట్టపగలే రోడ్లపై బారెడు పొడవున్న ప్రాణాంతక పాములు సంచరిస్తున్నాయి. తెనాలి మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు,సమస్య తీవ్రత పై దృష్టి సారించి, చర్యలు చేపట్టినందుకు, ఆ ప్రాంత నివాసులు కమిషనర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




శుక్రవారం ,19-12-2025

ఉడా కాలనీలో పాముల బెడద

- భయపడిపోతున్న స్కూల్ చిన్నారులు
- పట్టి పట్టని మున్సిపల్ అధికారులు

**తెనాలి డిసెంబరు 18 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**

తెనాలి చెంచుపేట ఉడా కాలనీలో విష సర్పాలు రోడ్లపై విహారం చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు, రోడ్లపై సంచరిస్తున్న పాములను చూసి, భయపడిపోతున్నారు. ఎల్కేజీ నుండి ఆ పై స్థాయి క్లాసులు వరకు ఇక్కడ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. ఈ కాలనీలో కొన్నిచోట్ల, ప్లాట్లలో ముళ్లతుప్పలు పెరిగి, వాటిల్లో పుట్టల ఏర్పాటుతో స్థావరాలు ఏర్పరచుకుని, పట్టపగలే, పెద్ద పెద్ద విష సర్పాలు భయాందోళన కలిగిస్తున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియటం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కాళీ ప్లాట్లలో మొలిచిన ముళ్ల తుప్పలను తొలగించాలని, వారు కోరుతున్నారు. ఈ విషయమై లక్ష్యం డెల్టా బ్యూరో తెనాలి మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ముళ్లతుప్పలు పెరిగిన కాళీ ప్లాట్లు యజమానులకు నోటీసులు జారీ చేసి, యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకుంటామని, వివరణ ఇచ్చారు.



# అమరావతి లో వజపాయ్ విగ్రహ ఆవిష్కరణ





**గుంటూరు డిసెంబర్ 23(లక్ష్యం న్యూస్)**

బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన చంద్రమౌళి నగర్ లోని కార్యాలయం నందు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశముతీఎనకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి విచ్చేశారు.బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్ మాట్లాడుతూబీజేపీ మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజపేయ్ 100వ జయంతి సందర్భంగా అమరావతి రాజధాని లో 12అడుగుల వాజపేయి భారీ విగ్రహం ఆవిష్కరణ 25వ తారీకు అమరావతి లో ప్రారంభిస్తాము.మహోన్నత వ్యక్తిత్వం రాజనీతిజ్ఞుడు కవి భారతరత్న వాజపేయి గారి విగ్రహం ప్రతిష్టించడం చాలా సంతోషమని తెలిపారు. అందికి స్ఫూర్తిని ప్రేరణ కలిగించేలా వాజపేయి గారి విగ్రహం ఉండబోతుంది. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న మొదటి విగ్రహం వాజపేయి గారిదే. ఈకార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ భూపతి రాజు శ్రీనివాస వర్మ సత్య కుమార్ యాదవ్ కేంద్ర మంత్రులు తదితర నాయకులు పాల్గొంటారు. ప్రతిపక్షాలు పిపిపి పై అసత్య ప్రచారాలు చేయడం చూస్తే సిగ్గనిపిస్తుంది. వైసీపీ నేతలు రాష్ట్రంలో దళితులపై దాడులు అంటూ మాట్లాడటానికి అర్హత ఉందా అంటూ విరుచుకుపడ్డారు. జగన్ చేసిన పాపల చిట్టాతో రాష్ట్రంలో ప్రజలు కనిపెట్టి వున్నారు. వైసీపీ హయాంలో దళితులపై దాడులు హత్యలు, మారణకాండతో దళితులు హడలి పోయారానే సంగతి మరచిపోయారా అని ప్రశ్నించారు.లిబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూలి భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలసందర్భంగా 25వ తేదీ రాజధానిలో విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం జరగబోతుంది.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో ప్రతి పార్లమెంట్ లో అటల్ వాజ్ పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేసాం. రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మకిలీ లేకుండా, ఒక్క శత్రువు లేకుండా గడిపిన వాజపేయ్ జీవితం అందరికి ఆదర్శం.రాబోయే రోజుల్లో వాజపేయ్ ని ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ వికసిత ఆంధ్రప్రదేశ్ వైపుగా నడిపిస్తాం.ఢిల్లీ నుంచి కేంద్ర నాయకులు ఆవిష్కరణ కార్యక్రమానికి వస్తారు.చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ధారా అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాస్ దేసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన నేత్ర వైద్య శిబిరం







**తెనాలి డిసెంబర్ 23(లక్ష్యంన్యూస్)**

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం ఈపూరు గ్రామంలో ఈనెల 14వ తారీకు నుండి నేటి వరకు జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా ముగిశాయి హైదరాబాద్ సెంటిలియన్ నెట్వర్క్ లిమిటెడ్ మరియు హెచ్ సి రోబోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ వైద్య బృందం సహకారంతో జరిగిన ఈ నేత్ర వైద్య శిబిరంలో సుమారు సుమారు 1100 మంది కంటి రోగులు సేవలు పొందారు వీరిలో 65 మందికి ఉచితంగా కేటరాక్ట్ ఆపరేషన్లు చేశారు అయితే సాధారణంగా ఇటువంటి శిబిరాలలో కేవలం ఉచిత కాంట్రాక్ట్ ఆపరేషన్లు మాత్రమే వీరు చేస్తారు కానీ వినూత్నంగా ఆపరేషన్ మాత్రమే కాకుండా కంటి సమస్యలు ఉన్నవారికి ప్రముఖ ఆప్తమాలజిస్టులు సిహెచ్ బుల్లి బాబు రాజకుమార్ల నేతృత్వంలో సుమారు 700 మందికి కళ్ళజోళ్ళ ఉచితంగా ఇవ్వటం ఒక నూతన వరవడి అని చెప్పవచ్చు ఈ సందర్భంగా సెంటిలియన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు హెచ్ సి రోబోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల సీఈఓ చుండి వెంకట్ మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారికి తగిన ఆర్థిక స్తోమత లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు తమ చేతనైన సహాయం చేయటంతో ఎంతో తృప్తి ఉందన్నారు ఆయన సతీమణి చుండి కళ్యాణి మాట్లాడుతూ సమాజశావే మాధవ సేవ అన్న ఆర్యుక్తితో ఇటువంటి కార్యక్రమం నిర్వహించామని ఇంతేకాక ఇప్పటికే ఇటువంటి కార్యక్రమాలు మాత్రమే కాకుండా తమ సంస్థ చదువు లో రాణించినప్పటికీ ఆర్థిక సమస్య లేని పేద విద్యార్థులకు తోడ్పాటు కల్పించామని భవిష్యత్తులో తమ కార్యక్రమాలు మరింత విస్తృత పరుస్తామని అన్నారు ఈ శిబిరం విజయవంతం కావటానికి సంస్థ ప్రతినిధులు ఈ నాగేశ్వరరావు బి సవ్యసాచి తమ వంతు సహకారం అందించారు శంకరా కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ అమృత వర్షిని ఆపరేషన్లు చేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తమ గ్రామంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడంతో సంతోషం వ్యక్తం చేశారు

# సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా".శ్రీధర్ చెరుకూరి

**కడప డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**

చెన్నూరు ఖాజీపేట పర్యటనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖాజీపేట ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణకు సంబంధించి కిచెన్ షెడ్ల నిర్మాణ పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ ప్రస్తుతం స్లాబ్ లెవెల్ లోవున్న కిచెన్ షెడ్ల నిర్మాణంలో మార్పులు చేర్పులను సూచిస్తూ ఆయా పాఠశాలల ప్రాంగణంలో కిచెన్ షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, పీఆర్ ఎస్ఈ మద్దన్న, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, చెన్నూరు, ఖాజీపేట తహసీల్దార్లు సరస్వతి, రమణమ్మ, ఎంపీడీవోలు హరినాథ్, వెంకట రమణ తదితరులు.



# భవ్య యాజమాన్యం 104 ఎం. ఎం.యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి - సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి




**కడప డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**

రాష్ట్ర 104 ఉద్యోగుల సమస్యలను అధికారులకు తెలియజేసినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరిగింది వెంటనే ఇచ్చిన లెటర్ రద్దు చేయాలని అన్నారు ఈరోజు కడప నగరంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ 104 ఏం ఏం యు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ,104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి 104 ఉద్యోగులకు గతము లో ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలి పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలి భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయిన కానీ ఇప్పటివరకు ప్లే స్లిప్పులు నియామక పత్రాలు మరియు ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలేదు.గ్రామీణ ప్రాంతాలలో 104 సంజీవినిగా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగరు, మరియు ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ మందులు పూర్తిస్థాయిలో అందేలాగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి గత అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిస్థాయిలో ఇప్పించి ఉద్యోగులు అందరికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.సమస్యలు పరిష్కరించే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు, తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నింగి నుండి నిఘా-డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ





◆ కడప నగరంలో గంజాయి నిషేధిత మత్తు పదార్థాల సేవనం, అసాంఘిక కార్యకలాపాలపై స్పెషల్ డ్రైవ్

◆ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ పార్టీలతో విస్తృత దాడులు

◆ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**కడప బ్యూరో డిసెంబర్, 23(లక్ష్యం న్యూస్):**
కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవనం, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడులు కొనసాగుతున్నాయి.గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ, నేలపై పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూ గుర్తించే చర్యలు తీసుకుంటున్నారు. అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.మంగళవారం బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, రాయల్ థియేటర్,రవి థియేటర్ వెనుక ప్రాంతం, నారాయణ కాలేజ్ పరిసరాలు తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చిన్న తెరెజమ్మ దేవాలయ ఆవరణలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు:- సంఘ కాపరి, గురువు పూదోట థామస్



**చిలకలూరిపేట డిసెంబర్ - 23 (లక్ష్యం న్యూస్):-**
పట్టణంలోని పెదనందిపాడు రోడ్డు,సెయింట్ చార్లెస్ స్కూల్ పక్కన ఉన్న చిన్న తెరేజమ్మ దేవాలయ ఆవరణ నందు సోమవారం సాయంత్రం దేవాలయంగురువులు పూదోట థామస్ , సంఘ పెద్దల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా పర్చూరు గ్రామం ఆర్.సి.యం దేవాలయం గురువులు తంబీ జోసెఫ్ హాజరయ్యారు.ముందుగా ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేకును గురువులు తంబీ జోసెఫ్, పూదోట థామస్, సిస్టర్స్ శాంత, సుప్రియ లు కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలకు విచ్చేసిన భక్తులు, సంఘ ప్రజలు, బాల బాలికలకు, తెరిస్సా యూత్, మరియదళ సభ్యులు, సంఘ పెద్దలకు, హ్యాపీ క్రిస్మస్
- హ్యాపీ క్రిస్మస్ అంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా గురువు తంబి జోసెఫ్ మాట్లాడుతూ దేవుని యొక్క రక్షణ మనం పొందాలి అంటే ఒక విశ్వాసమైన జీవితాన్ని ఒక ప్రార్థన కరమైన జీవితాన్ని జీవించాలి అని ఆయన అన్నారు. మత్తయి సువార్త 1వ అధ్యాయము 21 నుంచి 25 వచనాలు మనం చూసినట్లయితే మనకు అర్థమవుతుంది.దేవుడు జోజప్పకి కూడా ఒక బాధ్యతను ఇచ్చారు. జనించపోతున్న బాబుకి ఏసు అని పేరు పెట్టాలి. ఏసు అనగా పాపుల రక్షకుడు అని అర్థం అని ఆయన అన్నారు. పాత జీవితంలో జీవిస్తున్నటువంటి మనకోసం ఆ లోక రక్షకుడు జన్మించడానికి పూనుకున్నాడు.జన్మించ బోతున్నటువంటి ఆ యొక్క రక్షకుని మన యొక్క హృదయం లోనికి ఆహ్వానించుకోవాలి అని అన్నారు. మన యొక్క జీవితంలోనికి ఆహ్వానించుకోవాలి,మన యొక్క కుటుంబంలోనికి ఆహ్వానించుకోవాలి, మన సంఘంలోనికి ఆహ్వానించుకోవాలి అప్పుడే మన యొక్క జీవితం మారిపోతుంది మనలో ఒక మార్పు అనేది కలుగుతుంది ప్రియా క్రైస్తవ సహోదరి సహోదరులారా అని అన్నారు. ఒక రక్షకుడు జన్మించబోతున్నాడని ఆ రోజే జ్ఞానులు తెలుసుకున్నారు, వెతికారు.ఏ విధంగా అయితే ఆరోజు జ్ఞానులు వెతికారో, ఏ విధంగా అయితే ఆ జ్ఞానులు ఆరోజు తెలుసుకున్నారో అదేవిధంగా ఒక క్రైస్తవ జీవితాన్ని జీవిస్తున్నటువంటి మనం కూడా వెతకాలి, తెలుసుకోవాలి, వెతికి తెలుసుకొని సాష్టాంగ పడి ఆ రక్షకుని ఆరాధించాలి, ఆ రక్షకుని మన జీవితంలోకి ఆహ్వానించుకోవాలి ప్రియ క్రైస్తవ సహోదరి సహోదరులారా అని ఆయన అన్నారు. తదనంతరం ఆర్.సి.ఎం సంఘం తూర్పుమాలపల్లిలో ఉన్న 250 మంది వితంతువులకు గురువులు, సిస్టర్స్, సంఘ పెద్దలు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేయడం జరిగింది.సెమీ క్రిస్మస్ ని పురస్కరించుకొని ముందుగా నిర్వహించిన మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ వంటి అనేక రకాల ఆటల పోటీలలో పాల్గొని, గెలుపొందిన క్రీడాకారులకు గురువులు తంబి జోసఫ్, సిస్టర్ సుప్రియల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. చివరిగా సండే స్కూల్ బాల బాలికలు ఆ లోక రక్షకుడు గీతాలతో సాంస్కృతిక నృత్య లను ప్రదర్శించారు. వారి నృత్య ప్రదర్శనకు ప్రజలందరూ ముగ్ధులైపోయారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తెరిసా యూత్ సభ్యులు, మర్యాదల సభ్యులు, బాల బాలికలు ఆర్.సి.ఎం సంఘ ప్రజలు, సెయింట్ చార్లెస్ స్కూల్ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అధిక లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం..! జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప బ్యూరో డిసెంబర్, 23(లక్ష్యం న్యూస్) :**
అన్నదాతలకు అధిక లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ మద్దతు ధరకంటే తక్కువగా రైతులు ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితి రాకూడదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు మండలం రామన్నపల్లె గ్రామ సచివాలయాన్ని, రైతు సేవా కేంద్రంను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ- కడప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు కార్యక్రమంను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.సంబందిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి, గ్రామ వ్యవసాయ సహాయకుల (వీఏఏ)కు రైతుల వివరములు నమోదు, నాణ్యతా విశ్లేషణ, ధాన్యం కొనుగోలు తదితర అంశాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు



ప్రభుత్వ గిట్టుబాటు ధరను కల్పించి, వారికి లాభం చేకూర్చేలా ప్రభుత్వం ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందన్నారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ పంటధాన్యం కొనుగోలును నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ గిట్టుబాటు ధరకంటే ఏ మాత్రం తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి రైతులకు రాకూడదని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని రకాల పంటలకు సంబంధించి కొనుగోలు ధరల పట్టికలను ఆయా రైతు సేవా కేంద్రాల్లో పోస్టర్ల ద్వారా ప్రదర్శించాలన్నారు. రైతులకు సంబందించి ఎలాంటి సందేహాలున్నా తెలియజేయాలన్నారు. సచివాలయ పరిశీలనరామన్నపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. ఆకస్మికంగా పరిశీలించారు. సచివాలయంలో అందిస్తున్న సేవల వివరాలు, సిబ్బంది అటెండెన్స్, సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి తదితర వివరాలను వీఆర్ఓ, ఆయా విభాగాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరస్వతి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ వి.నాగ సుధ, మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవం - శంకుస్థాపనలలో.. ప్రజాప్రతినిధులు







**బాపట్ల బ్యూరో డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**
పాఠశాల ప్రారంభోత్సవం, సి.సి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రి, బాపట్ల ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ లు పాల్గొన్నారు. మంగళవారం బాపట్లలో సి యం గ్రాంట్, ఎష్యూరెన్స్ మరియు పి యం నిధులతో నూతనంగా నిర్మించిన పురపాలక ఉన్నత పాఠశాల భవనంను ప్రారంభోత్సవం ప్రారంభించి అనంతరం కర్లపాలెం నుండి పెద్ద పులుగువారి పాలెం రోడ్డుకు శంఖుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే వి. నరేంద్ర వర్మ, యం .పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**లక్ష్యం న్యూస్ - కారంపూడి:**
పల్నాడు జిల్లా లోని కారంపూడి మండలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించి, సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి అందించిన సందర్భంగా తహసీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్‌కు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రశంసాపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా రక్తదాన శిబిరాల నిర్వహణ ఎంతో అవసరమని, రెవెన్యూ శాఖ అధికారులు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.రక్తదాన శిబిరం నిర్వహణలో రెవెన్యూ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక యువకులు విశేషంగా సహకరించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని పలువురు ప్రశంసించారు.

# రాష్ట్ర స్థాయికి త్రోబాల్ టీం

**టంగుటూరు డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్**
త్రో బాల్ క్రీడా పోటీలలో టంగుటూరు మండలంకు చెందిన ఉపాధ్యాయుల టీం రాష్ట్రస్థాయికి చేరారు.వివరాల్లోకి వెళితేప్రకాశం జిల్లా స్థాయిలో ఒంగోలు లో జరిగిన మహిళఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలలో టం పట్ల టంగుటూరు మండల విద్యాశాఖ అధికారులు చెల్లి ఆనందరావు, తన్నీరు బాలాజీ మండల టీం ను అభినందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా త్రో బాల్ టీం మండల స్థాయి నుండి డివిజన్ కు, డివిజన్ స్థాయి నుండి జిల్లా స్థాయికి విజయం సాధించి,జిల్లా స్థాయిలో కూడా గెలుపొంది రాష్ట్ర స్థాయికి చేరటం పట్ల ఆ టీం ను అభినందించి, ఇదే పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో వచ్చే నెలలో విజయవాడలో జరిగే పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు ఆఫీసు సిబ్బంది టంగుటూరు మండల త్రోబాల్ టీంను అభినందించారు. ఈ టీమ్ లో కోచ్ అరుణ, కే.సుప్రజ, ఆదిలక్ష్మి, సుకన్య, మానస,నిర్మల, షమిం, పద్మావతి, రాజసులోచన, అంజమ్మ, రేవతి ఉన్నారు




# మోసపోయిన వినియోదారులు 1915 నెంబర్ కు ఫిర్యాదు చేయండి

**- మురికిపూడి ప్రసాద్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు**

**- రంగురంగుల ఆహార పదార్థాలతో అనారోగ్యం పాలవుతున్నారు.**

**చిలకలూరిపేట డిసెంబర్ - 23 (లక్ష్యం న్యూస్):-**
అనారోగ్యం పాలు అవుతున్నారువస్తు కొనుగోలులో, సేవల్లో మోసపోయిన వినియోదారులు 1915 నెంబర్ కు ఫిర్యాదు చేయాలి అని వినియోగదారుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ అన్నారు. ప్రతివినియోగదారుడు హక్కులు తెలుసుకొని బాధ్యతగా ఉండాలి అన్నారు. మనం నిత్యం వాడుతున్న ఆహారపదార్థాలలో రంగులు కలిపి వ్యాపారస్తులు విక్రయిస్తున్నారని వారి నియంత్రించే అధికారులు వారికిపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. వినియోగదారులు రకరకాల వ్యాధుల బారిన పడిఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.వస్తువు కొనుగోలు చేసినప్పుడు కానీ సేవలలో లోపంవలన గాని వినియోదారుడు నష్టపోతే ఇంటి వద్దనుంచే డిజిటల్ పద్ధతి ద్వారా సత్వర న్యాయంపొందటానికి అవకాశం కల్పించింది చట్టం అని తెలిపారు.అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళ ఆర్టీసీ బస్సులోప్రయాణిస్తూ ఆమె కట్టుకున్న పట్టుచీర బస్సులోనిమేకుకు పట్టు కొని చినిగి పోవడం వలన ఆర్టీసీ వారి సేవలోపము ఉన్నదని వినియోగదారుల ఫోరంలోకేసు వేసి గెలవడం జరిగిందని,శీతల పానీయం కొనుగోలు చేసి దానిలో మృగత జీవిఅవశేషం కనిపించి నేరుగా వినియోగదారులఫోరమును ఆశ్రయించి నష్టపరిహారం పొందడంజరిగిందని అన్నారు



ఇప్పుడు మార్కెట్లో విచ్చలవిడిగాతినుబండారాలకు టేస్టీ సాల్ట్ వినియోగిస్తున్నారనిదీనివలన లివర్, కిడ్నీ ఊపిరితిత్తులు సంబంధితవ్యాదులు వస్తున్నాయి అనికల్తీ విషయంలో నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ 1915 కులేదా సంబంధిత అధికారులకు పిర్యాదు చేయాలి ఆయన తెలిపారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:- రూరల్ ఎస్సై అనిల్ కుమార్

**చిలకలూరిపేట, డిసెంబర్ 23 (లక్ష్యం న్యూస్):-**
వాహనదారులు రోడ్లపై ప్రయాణించే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రూరల్ ఎస్సై అనిల్ కుమార్ సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రయాణించే సమయంలో అతి వేగంతో ఓవర్ స్పీడ్ వెళ్లడం లేదా రాంగ్ రూట్ తప్పుడు మార్గంలో ప్రయాణించడం వంటివి చేయరాదని, ఇవి ప్రాణాపాయానికి దారి తీస్తాయని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతల గురించి మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట లేదా కోడి పందాలు నిర్వహిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల పెరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల బాక్సింగ్ లో జిల్లాకు కాంస్య, రజత పతకాలు



**కడప డిసెంబర్,23 (లక్ష్యం న్యూస్):**
ఈ నెల 20,21వ తేదీలలో పిఠాపురం ఆర్. ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన 9వ ఏపీ స్టేట్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లాకు చెందిన ఆవుల లావణ్య, ఫాసీహా కమ్రీన్ రజత, కాంస్య పతకం సాధించారు. బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ వైయస్సార్ కడప జిల్లా తరఫున మొదటి ప్రయత్నంలోనే రజత, కాంస్య పతకాలు సాధించడం కడప జిల్లాకు, బాక్సింగ్ అసోసియేషన్ కు గర్వకారణంగా ఉందని అధ్యక్షులు కొన్నిపాటి వెంకటేష్ అన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో మరెన్నో పతకాలు సాధించి కడప జిల్లాను బాక్సింగ్ లో ప్రథమ స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కార్యనిర్వహణాధికారి యం.విజయభాస్కర్ రెడ్డి, అస్సోసియేషన్ సభ్యులు షేక్.ఇంతియాజ్,టి. శ్రీనివాసులు, ఆంజనేయులు అభినందించారు.తొలి ప్రయత్నంలోనే 54-57 కే.జి ల విభాగంలో కాంస్య పతకం ఆవుల లావణ్య, 75-80 కే.జి విభాగంలో రజత పతకం షేక్.ఫాసీహా కమ్రీన్ పతకాలు సాధించారు.ఈ సందర్భంగా ఆవుల లావణ్య మాట్లాడుతూ “విజయ భాస్కర్ మాస్టర్ శిక్షణలో మెలకువలు తప్పకుండా పాటించడం, వెంకటేష్ మాస్టర్ ప్రోత్సాహం వలనే పతకాలు సాధించడం సులభం అయిందని పేర్కొన్నారు.భవిష్యత్తులో జాతీయస్థాయిలో పతకం సాధించడమే నాలక్ష్యమని తెలిపారు.క్రీడాకారిణి షేక్.ఫాసీహా కమ్రీన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన మాస్టర్ శిక్షణ వల్లే తక్కువ సమయంలోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించడం సులభం అయింది అని తెలిపారు.

## మహిళా సాధికారతకు చక్కటి వేదిక ఆర్తి విలేజ్..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి



**కడప బ్యూరో డిసెంబర్, 23 (లక్ష్యం న్యూస్):**
మహిళా సాధికారత సాధనకు, బాలికల విద్యా, నైపుణ్య సామర్థ్యాల పెంపునకు చక్కటి వేదికగా నిలిచిన ఆర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి తెలిపారు. విజయ్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా బాలికలకు, మహిళలకు విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్తి హోమ్ (ఆర్తి విలేజ్) ప్రాంగణాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందర్శించి.. హోమ్ పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు పుచ్చలపల్లి సంధ్యా.. సంస్థ స్థాపన నుంచి ఇప్పటి వరకు ఆర్తి ఫౌండేషన్ ప్రగతిని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఆర్తీ విలేజ్ లోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ సందర్శించి వారి సేవలను, పనితీరును ప్రశంసించారు. ఆర్తి విలేజ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్ ను సందర్శించి వంటకాల తయారీని పరిశీలించారు. అనంతరం సంస్థలో పనిచేసే సిబ్బందిని, అక్కడ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులను పరామర్శించి పలకరించారు. అలాగే బాగోగులు, విద్య మరియు ఇతర విషయాలను, వారి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్తి హోమ్ ద్వారా కడపలోని 10 స్లమ్ ఏరియాల్లో నిర్వహించబడుతున్న విద్యా, యువత అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్వహకురాలు ప్రభుత్వ యంత్రాంగం తరపు మద్దతును కోరారు. అందుకు తమ తరపు నుంచి పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కడప తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఆర్తి హోం కార్యదర్శి దుర్గా కుమారి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆపోృ రిటైర్డ్ ఎండి ప్రసాద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శిగా ప్రహ్లాద రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా జగన్మోహన్ రెడ్డి నియామకం





**బద్వేలు డిసెంబర్,23 (లక్ష్యం న్యూస్):**
అఖిలభారత రెడ్డి సంఘం లో కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రహ్లాద రెడ్డిని జిల్లా కార్యదర్శిగా, బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామానికి చెందిన బిజివేముల జగన్మోహన్ రెడ్డిని బద్వేలు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి లు నియమించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ప్రహ్లాద రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ మాపై నమ్మకంతో అఖిలభారత రెడ్డి సేవా సంఘంలో పదవి బాధ్యతలు అప్పజెప్పి నియమించినందుకు జిల్లా వ్యాప్తంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో అఖిలభారత రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## లీప్ టీచర్ టోర్నమెంట్ 2025 కడప జిల్లా విజేతలు

### కడప మరియు బి కోడూరు మండలాలు

### జిల్లా నోడల్ అధికారి సునీల్ కుమార్



క్రికెట్ జిల్లా విజేత కడప మండలం జట్టు



త్రో బాల్ జిల్లా విజేత బి కోడూరు మండల జట్టు

**బద్వేలు డిసెంబర్,23 (లక్ష్యం న్యూస్):**
కడప జిల్లాస్థాయి టీచర్స్ టోర్నమెంట్ 2025 నందు క్రికెట్ పోటీలలో కడప మండలం జట్టు, త్రోబాల్ పోటీలలో బి కోడూరు మండల జట్లు విజేతలు గా నిలిచినట్లు జిల్లా నోడల్ ఆఫీసర్ మూరతోటి సునీల్ కుమార్ తెలిపారు.ఈనెల 22వ తేదీ ఉదయం బద్వేలు బిజివేముల వీరారెడ్డి కళాశాల గ్రౌండ్ నందు కడప జిల్లా ఉప విద్యాశాఖ అధికారి జి. రాజగోపాల్ రెడ్డి చే ప్రారంభించబడిన క్రికెట్ పోటీలలో మొదట బద్వేలు మరియు వీరపునాయనపల్లె మండలాలు తలపడగా వీరపునాయన పల్లె జట్టు గెలుపొంది ఫైనల్ కు చేరుకుంది. మధ్యాహ్నం కడప మరియు మైలవరం జట్ల మధ్య జరిగిన పోటీలో కడప జట్టు గెలుపొంది ఫైనల్ కు చేరుకుంది. గెలుపొందిన రెండు జట్ల మధ్య ఫైనల్ పోటీని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ మ్యాచ్ నందు తొలిత బ్యాటింగ్ చేసిన వీరపునాయన పల్లె జట్టు 86 పరుగులు చేయగా 87 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదించి కడప జట్టు జిల్లా విజేతగా నిలిచింది. అదేవిధంగా త్రోబాల్ పోటీ నందు బి కోడూరు మండలం మరియు సింహాద్రిపురం జట్ల మధ్య జరుగునున్న మ్యాచ్ కు సింహాద్రిపురం జట్టు హాజరు కాకపోగా బీ.కోడూరు మండల జట్టు ఫైనల్ కి చేరుకుంది. తదనంతరం కడప మైలవరం జట్ల మధ్య జరిగిన పోటీలో కడప జట్టు విజయం సాధించి ఫైనల్ చేరుకుంది. అనంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్లో బి.కోడూరు మరియు కడప జట్లు పోటీ పడగా బీ.కోడూరు జట్టు విజయం సాధించి జిల్లాస్థాయి విజేతగా నిలిచిందని జిల్లా నోడల్ ఆఫీసర్ మూరతోటి సునీల్ కుమార్ నాలుగు డివిజన్ల కన్వీనర్లు బత్తిని చిట్టిబాబు, గంగాధర్ నాయక్ స్టాలిన్ లు తెలిపారు.విజేతలైన కడప మరియు బి.కోడూరు జట్లకు కడప ఉప విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. జిల్లా స్థాయిలో విజేతలైన ఇరు జట్లను జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ ఉప విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారులు రఘు రాములు ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య తదితరులు అభినందించారు.ఈ టోర్నమెంట్ కొరకు బహుమతులను అందించి నిర్వాహకులకు సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డి, నిర్వహణ లో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, మల్లికార్జున, సుబ్బారావు హరీష్ కుమార్, శ్రీకాంత్ ఉపాధ్యాయులు నజీమ్ భాష రమణమూర్తి సతీష్ మస్తాన్ బాబు తదితరులకు అభినంద నలు తెలియజేశారు.

## వినియోగదారుల హక్కులపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి

### - పల్నాడు జిల్లా డి.ఎస్.ఓ ఎం.వి.ప్రసాద్









**పల్నాడు జిల్లా, నరసరావుపేట, డిసెంబర్ 23, లక్ష్యం న్యూస్**
వినియోగదారుల హక్కుల పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, వినియోగదారుల పై జరుగుతున్న మోసపూరిత చర్యలను తెలివితో అవగాహనతో అడ్డుకోవాలని అందుకు విద్యార్థి దశ నుంచి ప్రయత్నించాలని పల్నాడు జిల్లా పౌర సరఫరా అధికారి ఎం.వి.ప్రసాద్ తెలిపారు. శనివారం వినియోగదారుల హక్కులపై అవగాహన లో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట శ్రీ లాల్ బహదూర్ పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నందు ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన వినియోగదారుల రక్షణ చట్టంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలి నిర్వహించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువు ఏదైనా కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలన్నారు. అదేవిధంగా వస్తూ నాణ్యత, ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. వస్తువు కొనుగోలు చేసిన తర్వాత వినియోగదారుడు నష్ట పోతే కోర్టును ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చునని తెలిపారు.. వినియోగదారుల కోర్టులో వినియోగదారుడు కేసు స్వయంగా వాదించుకోవచ్చునని తెలిపారు. ఏంజల్ ఫ్రైడ్ కాన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వినియోగదారులు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మరియు పల్నాడు జిల్లా విజిలన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ తినుబండారాలు అలాగే, త్రాగే నీరు పరిశుభ్రంగా ఉండేలాచూసి పరిశీలించుకుని, వినియోగించుకోవాలని, ఐఎస్ఐ. అగ్మార్క్ బిఐఎస్, హాల్ మార్క్ ఇటువంటి వాటి గురించి తెలుసుకొని ఆయా వస్తువులు కొనుగోలు చేయవలెను అని అన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్టి కొనుగోలు చేస్తునందున రేషన్ బియ్యాన్ని ప్రతి ఒక్కరువినియోగించుకోవాలని, దళారులకు అప్పచెప్పొద్దని, అదే విధంగా పోర్టిఫైడ్ బియ్యాన్ని అందిస్తుందని, అవి నీటిలో తేలతాయని అవి ప్లాస్టిక్ బియ్యం కాదని వాటిని వినియోగదారులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు నకిలీవి కాకుండా ప్రభుత్వ అనుమతి పొందిన షాపులలో ప్రభుత్వం అనుమతి పొందిన విత్తన తయారీదారు సంస్థల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ ప్రమాదాల వల్ల నష్టపోయిన కుటుంబాల వారు సంబంధిత ఏజన్సి ద్వారా నష్టపరిహారం పొందవచ్చునని అన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ కి 15 కిలోమీటర్ల పరిధిలో లోపు ఎటువంటి చార్జి చెల్లించనక్కర్లేదని తెలిపారు.. గ్యాస్ డెలివరీ సమయంలో సిలిండర్ను కాటా వేసి వినియోగదారుడు చూపించి ఇవ్వవలసిన బాధ్యత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ పల్నాడు జిల్లా ఉప కార్యదర్శి, నరసరావుపేట మండల విజిలన్స్ కమిటీ సభ్యులు షైక్ షాముల్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ.సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన

## అలుపెరగని పోరాటం చేసింది కమ్యూనిస్టులే

- మోడీ ఆర్థిక విధానాలు దేశాన్ని కుదేలు చేశాయి
- ప్రజల పక్షాన నిలిచే శక్తి సీపీఐ మాత్రమే
- అమరావతి పోరాటం నుంచి దేశ ప్రజాస్వామ్య రక్షణ వరకు
- సీపీఐ శతవత్సరాల చరిత్రకు నిదర్శనం
- ఎర్రజెండాల మధ్య ప్రజా చైతన్య ర్యాలీ పోరాటాలకు పిలుపు
- ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సమాయత్తం కావాలి
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు



**మంగళగిరి డిసెంబర్ 23 (లక్ష్యం న్యూస్)**
పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేసింది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు.సీపీఐ శత వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన సిపిఐ శత వార్షికోత్సవ ప్రజాప్రస్థానం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మంగళగిరి పట్టణంలోని ఎయిమ్స్ ప్రధాన ద్వారం వద్ద నుంచి బైకు ర్యాలీని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ర్యాలీ మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా దేవస్థానం మెయిన్ బజార్ మిద్దె సెంటర్, పాత మంగళగిరి, ద్వారకా నగర్, ఇందిరా నగర్, మంగళగిరి పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఎర్రజెండాలతో, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. కార్మికులు, రైతులు, యువత, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సీపీఐ శతాబ్ది సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అనంతరం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అధ్యక్షత వహించారు. పార్టీ కార్యాలయం జెండాను సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం వద్ద గల సిపిఐ మాజీ నియోజకవర్గ కార్యదర్శి రావుల శివారెడ్డి విగ్రహానికి జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పూలమాలలు వేసి నివాళు లర్పించారు...ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పేదలు, కార్మికులు, రైతుల పక్షాన అలుపెరుగని పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీనేనని స్పష్టం చేశారు. వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సీపీఐ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం ఉద్యమాలు సాగిస్తోందని తెలిపారు. శత వార్షికోత్సవ ప్రజాప్రస్థానం ఉత్సవంగా మాత్రమే కాకుండా, రానున్న కాలంలో జరగబోయే ఉద్యమాలకు పునాది అని పేర్కొన్నారు.ప్రస్తుత పాలకులు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతోందని ముప్పాళ్ల విమర్శించారు.అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా ప్రకటించి, ఆ తరువాత దానిని మూడుముక్కలు చేయాలనే ప్రయత్నాలు జరిగిన సమయంలో ప్రజల తరపున తిరిగి పోరాడి రాజధానిని సాధించిన చరిత్ర సీపీఐకే దక్కుతుందని ముప్పాళ్ళ పేర్కొన్నారు. రాజధాని అంశంలో ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా నిలబడి, నిరంతర ఉద్యమాలతో అమరావతిని కాపాడిన ఘనత కమ్యూనిస్టు పార్టీకేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ముఖ్యంగా నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు దివాలా తీస్తూ, కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. భారతదేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని విమర్శించారు. రూపాయి మారకపు విలువ 90 రూపాయలు దాటిపోయే పరిస్థితులు రావడం ఆర్థిక వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీని 'మొనగాడు'గా భావించడం తప్పని అన్నారు.దేశానికి, ప్రజలకు మేలు జరగాలంటే కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడాల్సిన అవసరం ఉందని ముప్పాళ్ళ అన్నారు. ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడగల శక్తి కమ్యూనిస్టు పార్టీకే ఉందని వారు స్పష్టం చేశారు.సీపీఐ శతవత్సరాల సందర్భంగా దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అన్ని వర్గాల ప్రజలు సీపీఐని బలపరచాలని ముప్పాళ్ళ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీకి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ముప్పాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడిన చారిత్రక కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కొత్త లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులను అస్థిరతకు గురి చేస్తున్నారని అన్నారు. ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులు వంటి ఎన్నో హక్కులు పోరాటాల ఫలితంగా సాధించుకున్నవేనని గుర్తు చేశారు. అయితే, నేటి ప్రభుత్వ విధానాల వల్ల ఈ హక్కులన్నీ ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.... సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూసీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీని మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. శతాబ్ద కాలంగా కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సాగిన సీపీఐ పోరాట చరిత్రను యువతకు చేరవేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామగ్రామాన కమిటీలు బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేయడం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు సాగించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మిక చట్టాల సడలింపులపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, సామాజిక న్యాయం కోసం సీపీఐ పోరాటాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శిలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ముసునూరి సుహాస్, పిడికిటి సాంబశివరావు, ఆకురాతి శ్రీనివాసరావు, సయ్యద్ కరీముల్లా, ఎస్కే కరీముల్లా, ఇంటూరి గోపిరాజు, నరేంద్ర, వి సాంబశివరావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు,గుంటూరు నగర సిపిఐ పార్టీ కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ ,తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్, సిపిఐ నాయకులు చిన్న పోతుల విజయ్ కుమార్ , పచ్చల సాంబశివరావు,నూతలపాటి వెంకటేశ్వరరావు, పుప్పాల సత్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, ప్రజా నాట్యమండలి నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా నియోజకవర్గ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం ,24-12-2025

# తహశీల్దార్ గోపాలకృష్ణ కు కలెక్టర్ అభినందన



**తెనాలి డిసెంబరు 23( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో)**
తెనాలి తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అభినందించారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె, కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన తాసిల్దార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల ఈ కార్యాలయాన్ని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించిన సంగతి విదితమే. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసింహ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు క్రిస్మస్ శుభాకాంక్షలు

**రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్. కుంచం వెంకటసుబ్బారెడ్డి**



**కడప డిసెంబర్,23 (లక్ష్యం న్యూస్):**
యేసు క్రీస్తు బోధనలు మనకు అనుసరణీయం, త్యాగ నిరతి, ప్రేమ, కరుణకు ప్రతిరూపం యేసు ప్రభువు అని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వ మానవాళికి యేసు క్రీస్తు పుట్టుక చరిత్రాత్మకమనిఆయన పర్వదినాన అందరికీ శుభాలు కలగాలన్నారు. ప్రపంచానికే శాంతి కలగాలని ఏసుక్రీస్తు బోధనలు అనుసరించి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# ఘనంగా నేషనల్ ఫార్మర్స్ డే సెలబ్రేషన్స్ జై జవాన్ జై కిసాన్



**కడప డిసెంబర్,23 (లక్ష్యం న్యూస్):**
స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్ నందు ప్రిన్సిపల్ గీత ఆధ్వర్యంలో నేషనల్ ఫార్మర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు రైతు,రైతు కూలీల వేషధారణలోఅలరించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశంలో రైతులు బాగుంటేనే దేశం ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.పిల్లలకు వ్యవసాయం గురించి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన విలేఖరి తోట మల్లికార్జున జన్మదిన సంబరాలు





**చిలకలూరిపేట డిసెంబర్ - 23 (లక్ష్యం న్యూస్):-**
పట్టణంలోని పురపాలక సంఘం పక్కన ఉన్న న్యాయవాదుల కార్యాలయం నందు ప్రముఖ న్యాయవాది, బి.ఆర్.కే న్యూస్ రిపోర్టర్ ఇమ్మడి సురేంద్రబాబు, రాజ్ న్యూస్ రిపోర్టర్ గూడూరు సుబ్బు ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన తోట మల్లికార్జున జన్మదిన సంబరాలు. ముందుగా తోట మల్లికార్జునను పుష్పగుచ్చాలు పూలదండలు దృశ్శాలువాలతో సత్కరించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన కేక్ ను ఏర్పాటు చేశారు. తదనంతరం తోట మల్లికార్జున కేకును కట్ చేశారు.తోటి మిత్రులు హ్యాపీ బర్డే మల్లికార్జునరావు హ్యాపీ బర్డే తోట మల్లికార్జున్ రావు అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది బి ఆర్ కే న్యూస్ రిపోర్టర్ ఇమ్మడి సురేంద్రబాబు మాట్లాడుతూ ముందుగా తోట మల్లికార్జున కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. గుణవంతుడు, త్యాగశీలి, నలుగురికి తలలో నాలుక లాంటివాడు, మంచితనంకు మారుపేరు తోట మల్లికార్జున అని ఆయన అన్నారు. మరి తోట మల్లికార్జున ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో ఎన్నెన్నో జరుపుకోవాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. తదనంతరం తోట మల్లికార్జున మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన నా తోటి మిత్రులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. స్నేహంలో ఎటువంటి చెప్పుడు మాటలకు తావు ఇవ్వకుండా అందరం కలిసికట్టుగా ఉంటే స్నేహం అనే ప్రయాణం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ముందుకు ముందుకు సాగుతుందని నా అభిప్రాయం అని అన్నారు. కార్యక్రమంలో విడదల మల్లి, గుండెచప్పుడు ప్రతినిధి గుంటుపల్లి రవి, సాయి (ల్యాబ్) చిలకలూరిపేట బీసీ సంఘం యువజన అధ్యక్షుడు, సురేష్ మీడియా బజ్ జజూా, షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

# 2029 నాటికి అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రధాన లక్ష్యం





**- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మెరిట్ సీట్లు లేకుండా చేసింది గత పాలకులే?**
**- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసింది**
**- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై 18 నెలల కాలంలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు**
**- వ్యక్తిగత ద్వేషం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు**
**- ఒక్కో ఇటుక పేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెడుతున్నాం**
**-అర్హులైన అందరికీ అక్రడిటేషన్ అందిస్తాం**
**- సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

విజయవాడ, తేదీ: 23.12.2025
ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ స్టేట్‌గా నిలబెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తోందని సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.. స్థానిక ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంగళవారం సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, గత ప్రభుత్వ వైఫల్యాల గురించి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పీపీపీ (%లాబఎశ్రీఱఛ ూతీఱఙaవ ూaతీఅవతీంష్ట్రఱజూ%) అనేది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టింది కాదని, ఇది ప్రపంచవ్యాప్తంగానే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న విధానంగా మంత్రి అన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌ను విమర్శించడం సరికాదు. గత ప్రభుత్వం 17 కాలేజీలు తెచ్చామని గొప్పలు చెప్పుకుందని కానీ, కేవలం దాదాపు రూ. 600 కోట్లు ఖర్చు చేసి 8,500 కోట్ల ప్రాజెక్టును గాలికి వదిలేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన పీపీపీ విధానం వల్ల 50% సీట్లు మెరిట్ ప్రాతిపదికన కేవలం రూ. 15,500 ఫీజుతో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే దక్కుతాయన్నారు. గత ప్రభుత్వ విధానం వల్ల కేవలం 35% సీట్లు మాత్రమే మన విద్యార్థులకు అందేవని, ఈ మార్పు వల్ల కలిగే ప్రయోజనాన్ని విపక్షం జీర్ణించుకోలేకపోతుందన్నారు. పీపీపీ టెండర్లలో పాల్గొంటే జైలుకు పంపిస్తామనే విపక్షం బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరుతున్నారన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాబిన్నం చేసి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందన్నారు. మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే 32% అదనంగా అప్పులు చేసిందని స్వయంగా కాగ్ నివేదికలో స్పష్టంగా పేర్కొందన్నారు. గత ప్రభుత్వం బడ్జెట్‌కు వెలుపల, కార్పొరేషన్ల పేరుతో విచక్షణారహితంగా అప్పులు చేసిందని అన్నారు.. అప్పు తెచ్చిన నిధులను మూలధన వ్యయం (%ఝఞజూఃఞశ్రీ జుఞజూవఅఛఱబతీవ%) కోసం కాకుండా కేవలం ఇతర ఖర్చులకే వినియోగించారని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఏ నాగరికత అభివృద్ధి అయినా రోడ్లపై కనిపిస్తుందని అంటారని, కానీ గత ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులను, కొత్త రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు.

డ్రైనేజీ కాలువలు, కాలువల నిర్వహణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, దీనివల్ల వ్యవసాయ రంగం కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రాజెక్టులను గత ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపివేసిందన్నారు. చింతలపూడి ప్రాజెక్టు 7-8 వేల కోట్లతో పూర్తి అయ్యే అవకాశం ఉన్నా అప్పటికే 4 వేల కోట్లు ఖర్చు చేసినా, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారనే కారణంతో నిలిపివేశారన్నారు. దీనివల్ల 2.5 లక్షల ఎకరాల సాగు నీరు, లక్షల మందికి తాగు నీరు అందకుండా పోయిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం 18 నెలల కాలంలో దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో ఒక్కరికే చదువుకునే ఆడ పిల్లలకు ఆర్థిక సాయం అందిస్తే, కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఆడ పిల్లలు ఉంటే అంతమందికీ "తల్లికి వందనం" పథకాన్ని వర్తింపజేస్తోందన్నారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 8.29 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని, పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో మరో 13.5 లక్షల కోట్ల రూపాయల విలువైన ఎంవోయూ లపై సంతకాలు జరిగాయని, వీటి ద్వారా దాదాపు 20 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేశామన్నారు. నైపుణ్యాభివృద్ధి కేవలం చదువుకే పరిమితం కాకుండా, రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యువతకు స్కిల్ (నైపుణ్యం) నేర్పించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలను ఆకర్షించడానికి ప్రభుత్వం 25 బెస్ట్ పాలసీలను (స్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటి, డ్రోన్, ఇండస్ట్రియల్ పాలసీలు) ఆమోదించిందని మంత్రి పేర్కొన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా, పరిశ్రమలు పెట్టే పెట్టుబడిదారులకు ఇన్సెంటివ్స్ అందించడానికి 'ఎస్క్రో అకౌంట్' (%జుంఛతీశష ూఛఛశీబఅ%) విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పొరుగు రాష్ట్రాల మంత్రులు కూడా ఏపీకి వస్తున్న పెట్టుబడుల గురించి చర్చించే స్థాయికి రాష్ట్రం చేరుకుందంటే దానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, పరిపాలనా దక్షత కారణంగా పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా ఫోన్ ద్వారానే 700-800 సేవలను వాట్సాప్ గవర్నెన్స్ (%ఔష్ట్రaఊరూజూజూ +శీవతీఞఅaఛవ%) ద్వారా పొందే సదుపాయం కల్పించామన్నారు. విపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ప్రజల్లో విద్వేషాలు, ఉద్వేగాలు రెచ్చగొడుతూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని మంత్రి విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అసెంబ్లీ ఒక దేవాలయం వంటిదని, అక్కడ ప్రభుత్వం ప్రజలకు సమాధానాలు చెప్పాలి, ప్రతిపక్షం ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పేర్కొన్నారు. కేవలం ప్రతిపక్ష హోదా రాలేదనే నెపంతో అసెంబ్లీకి రాకుండా ఉండటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు.

జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి కేంద్ర పథకాల ద్వారా ఇతర రాష్ట్రాలు లక్షల కోట్లు పొందుతుంటే, గత ప్రభుత్వం కనీసం రూ. 3 వేల కోట్లు కూడా తీసుకురాలేకపోయిందని, దీనివల్ల రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత ప్రభుత్వం సోలార్ కంపెనీలతో ఉన్న ఒప్పందాలను రద్దు చేయడం వల్ల రాష్ట్రంపై రూ. 9,000 కోట్ల భారం రాష్ట్రంపై పడిందన్నారు. తక్కువ ధరకు వచ్చే సోలార్ విద్యుత్‌ను కాదని, ఓపెన్ మార్కెట్‌లో రూ. 10 నుండి రూ. 14 వరకు విద్యుత్ కొనడం వల్ల ప్రజలపై భారం పడిందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే ఐదేళ్లలో యూనిట్ విద్యుత్ ధరను రూ.1.20 పైసలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వం వచ్చే సమయానికి యూనిట్ ధర రూ. 5.19 పైసలు ఉండగా, ప్రస్తుతానికి అది రూ.4.80 - రూ.4.90 మధ్య ఉందని, దీనిని రూ. 4 కన్నా తక్కువకు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గతంలో విద్యుత్ ఉత్పత్తి పెద్ద సంస్థలకే పరిమితం కాగా, ఇప్పుడు ప్రతి పేదవాడు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఇందులో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఓసీ ఇళ్లపై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్స్ ఏర్పాటు కోసం 20% సబ్సిడీ ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని (%లావతీ ఝఞజూఃఞ ఱఅఛశీఎవ%) రూ. 50 లక్షల మించి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. జిడిపి (%+ణూ%) పెరుగుదలను ప్రతి సంవత్సరం మానిటర్ చేస్తూ, ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి చేయాలని నిర్ణయించారన్నారు.

**క్వాంటం కంప్యూటర్:**
ప్రపంచంలోనే అతికొద్ది దేశాలకే అందుబాటులో ఉన్న క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను రాష్ట్రం ద్వారా దేశానికి అందించబోతున్నామన్నారు. దీనికి కావలసిన కాంపోనెంట్స్ తయారీ కూడా మన రాష్ట్రంలోనే జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

**రహదారుల అభివృద్ధి**
గతంలో రోడ్ల దుస్థితి ఏవిధంగా ఉండేదో మనందరికీ తెలిసిన విషయమేనని, గుంతల రోడ్లను (%లాశ్ట్రశ్రీవం%) బాగు చేయడానికి, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు.

**నీటి వనరులు మరియు ఇతర పథకాలు:**
గ్రౌండ్ వాటర్ పెంచడం, నదుల అనుసంధానం ద్వారా రైతులకు సాగు నీరు, ప్రజలకు తాగు నీటి సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి వాటిని సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రానికి మేలు చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన శాఖలైన అటవీ, పంచాయతీ రాజ్ వంటి వాటిలో నిబద్ధతతో పని చేస్తున్నారని, పంచాయతీలకు వచ్చే నిధులు పారదర్శకంగా ఖర్చు అయ్యేలా గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. బెంగళూరులో రోడ్ల పరిస్థితిపై ఒక పారిశ్రామికవేత్త సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ కు తక్షణమే స్పందించి, వారిని రాష్ట్రానికి ఆహ్వానించిన తీరు మంత్రి లోకేష్ పనివేగానికి నిదర్శనమన్నారు.

**పెట్టుబడుల ఆకర్షణ:**
అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పర్యటించి, అక్కడి దిగ్గజ సంస్థలకు రాష్ట్ర విధానాలు, మానవ వనరులు, సహజ వనరుల పట్ల నమ్మకాన్ని కలిగించారని మంత్రి అన్నారు.
**ప్రముఖ సంస్థల రాక వెనుక మంత్రి లోకేష్ కృషి:**
గూగుల్, రిలయన్స్, కాగ్నిజెంట్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రానికి రావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కలయికతో రాష్ట్రంలో అత్యంత బలమైన రాజకీయ శక్తి ఏర్పడిందని పెట్టుబడిదారులలో నమ్మకం కలిగించారన్నారు. తల్లీ వందనం, ఉచిత బస్సు సౌకర్యం, స్త్రీ శక్తి వంటి పథకాల ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు. సామాజికాభివృద్ధి: ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ కుటుంబాల్లోని పిల్లలకు సాఫ్ట్ వేర్ లేదా ఐటీ రంగాల్లో మంచి ఉద్యోగాలు కల్పించడం ద్వారా వారి సామాజిక గౌరవాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారన్నారు.
రైతు సంక్షేమం: రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పొగాకు, కోకో, మామిడి వంటి పంటలకు ప్రభుత్వం అదనపు ధర ఇచ్చి కొనుగోలు చేస్తోందన్నారు.
వేగవంతమైన చెల్లింపులు: ధాన్యం కొనుగోలు చేసిన 24 నుండి 48 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం అని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకం అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లు మరియు భవిష్యత్ ప్రణాళికలపై మంత్రి వివరిస్తూ...

గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలను శ్మశానాలు, కొండ వాలు ప్రాంతాలు, నదులు, కాలువల సమీపంలో కేటాయించడం వల్ల ప్రజలు అక్కడ నివసించడానికి ఇష్టపడటం లేదన్నారు. అనేక కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించకుండానే ఇళ్లను ప్రారంభించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. 2014-2019 మధ్య కాలంలో దాదాపు 5 నుండి 6 లక్షల కుటుంబాలకు మంజూరైన గృహాలను గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో రద్దు చేసి పేదలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఇప్పటివరకు 18.5 లక్షల ఇళ్లు మంజూరు కాగా, గత ప్రభుత్వం కేవలం 6.5 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 3.2 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిందన్నారు.. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 5.5 లక్షల ఇళ్లను 2026 జూన్-జూలై నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 41,000 ఇళ్లు మంజూరు చేయగా, గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన 10 లక్షల దరఖాస్తులను పరిశీలించి అర్హులకు గృహాలను మంజూరు చేస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మంత్రి అన్నారు.

**టిడ్కో(%ు×ణజూ%)గృహాలకు అదనపు సాయం:**
కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనారిటీలకు రూ. 50,000, ఎస్టీలకు రూ. 75,000 మరియు పీజీటీడీఎస్ (%ూ+ుణూ%) వర్గాలకు రూ. 1 లక్ష వరకు అదనపు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. గృహ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుండి 40% నిధులను కేటాయించాలని నిర్ణయించారన్నారు. గత ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారుల పేరుతో బ్యాంకుల నుండి రుణాలు తీసుకుని, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల లబ్ధిదారులు సిబిల్ (%జ×దీ×ూ%) స్కోర్ తగ్గి ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**మీడియా అక్రిడిటేషన్ పై ప్రభుత్వం నిర్ణయాలు:**
ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో జర్నలిస్టుల, మీడియా సంస్థల బాధ్యత చాలా కీలకమని ప్రభుత్వం గుర్తిస్తోందన్నారు. గత ప్రభుత్వ కాలంలో (2019-2024) అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య 22,000 నుండి 12,000కు తగ్గించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. సోషల్ మీడియా, యూట్యూబర్లకు కూడా అక్రిడిటేషన్ ఇచ్చే అంశంపై అధ్యయనం చేయడానికి ఒక కమిటీని వేశారన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పాలసీలను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డుల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశించారన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి క్యాబినెట్ ఆమోదం పొంది, ఇప్పటికే జీవో విడుదలయింది.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది చాలా కాలంగా ఉన్న డిమాండ్. 2014-2019 మధ్య కాలంలో భూ కేటాయింపులకు సంబంధించి కొన్ని జీవోలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరియు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారు. కార్యక్రమంలో సీఆర్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే, ఐజేయూ నాయకులు ఐవీ సుబ్బారావు, కంచల జయరాజు, సోమ సుందర్, వెంకటేశ్వర్లు, దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, ఏచూరి శివ, ఇతర నాయకులు పాల్గొన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం ,24-12-2025

# ఏపీలో కమలం సరికొత్త స్ట్రాటజీస్..!

విశాఖపట్నం, డిసెంబర్ 23, లక్ష్యం న్యూస్

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు..దేశం మొత్తం బీజేపీ పాలిత రాష్ట్రాలుగా ఉండాలనేది కమలనాథుల కల. ఈ ఎజెండాతోనే 2014లో మోదీ పీఎం అయినప్పటి నుంచి..అయితే సొంతంగా..లేకపోతే కూటమి పక్షాలతో కలిపి ఒక్కో రాష్ట్రంలో జెండా పాతుతూ వస్తోంది బీజేపీ. అయితే ఏపీకి వచ్చేసరికి బీజేపీ డిఫరెంట్ సినారియోను ఫేస్ చేస్తోంది.కూటమిలో భాగంగా ఉంది. కేంద్రంలో జనసేన, టీడీపీ మద్దతు కీలకమైంది. అయినా నవ్యాంధ్రలో సొంతంగా బలపడాలనే ఆకాంక్షను మాత్రం వదిలిపెట్టడం లేదు కమలం పార్టీ లీడర్లు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా అధికారం ఉండగానే పార్టీని బలోపేతం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారట. జాతీయ నాయకత్వం డైరెక్షన్స్ ప్రకారం అడుగులు ముందుకు వేస్తున్నారు ఏపీ బీజేపీ నేతలుగత ఎన్నికల్లో ఏపీలో బీజేపీ ఎనిమిది ఎమ్మెల్యే, మూడు ఎంపీ స్థానాలను గెలుచుకుంది. ఇక ఒక ఎమ్మెల్సీ పదవితో పాటు కొన్ని నామినేటెడ్ పోస్టులను ఆ పార్టీకి కూటమి పొత్తులో దక్కాయి. అలాగే రెండు రాజ్యసభ సీట్లు సొంతం చేసుకుంది. అయితే బీజేపీకి దక్కిన సీట్లు, నామినేటెడ్ పదవులు..పొత్తు వల్లనే అన్నది కమలనాథులతో పాటు ప్రజలందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్.బీజేపీ 2014లో టీడీపీతో కలిసి 4 ఎంపీ, 4 ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుంది. 2019లో సింగిల్‌గా పోటీ చేసే సరికి ఓటు షేర్ ఒక్క శాతం కంటే పెద్దగా రాలేదు. 2024లో మళ్లీ పొత్తుతో కమలం మరోసారి సత్తా చాటింది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా..ఏపీలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయినా..ఏపీలో బీజేపీకి పట్టున్న ప్రాంతం ఏదంటే టక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. అర్బన్ ఏరియాల్లో బీజేపీ పట్ల జనం సానుభూతితో ఉండటం కామనే. కానీ రూరల్ ఏరియాలో మాత్రం అంతంత మాత్రమే. అయితే పట్టణ ప్రాంతాల్లో బీజేపీ బలాన్ని మరింత పెంచుకునేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరమీదకు తెచ్చారు కమలనాథులు.బీజేపీ సీనియర్ నేత దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించి.. విద్యావంతులను, పట్టణ ప్రాంత వాసులను తమవైపు తిప్పుకోవాలని చూస్తోందట. దీంతో వాజ్ పేయ్ శత జయంతి పేరిట యాత్ర అనంతపురం నుంచి ప్రారంభమైంది. శ్రీకాకుళం నుంచి విజయనగరం, విశాఖ దాకా సాగనుంది. గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరులో కూడా ఈ యాత్ర నిర్వహించి 25న అమరావతిలో భారీ బహిరంగ సభతో ముగిస్తారట.వాజ్ పేయ్ పాలన, పనిలో పనిగా మోదీ అడ్మినిస్ట్రేషన్‌ను వివరిస్తూ జనం మద్దతు కూడగట్టే వ్యూహరచన చేస్తోందట బీజేపీ. దీనికి కేంద్రమంత్రులను బీజేపీకి చెందిన ఇతర రాష్ట్రాల సీఎంలను తీసుకొస్తున్నారు. అలాగే బీజేపీ నేషనల్ లీడర్లను కూడా ఏపీకి రప్పిస్తూ ఇప్పుడు మోదీ నాయకత్వంలో, అంతకు ముందు వాజ్ పేయ్ పాలనలో దేశానికి జరిగిన అభివృద్ధి ఏంటి.? తీసుకొచ్చిన సంస్కరణలేంటి.? అన్నదానిపై వివరించే ప్రయత్నం చేస్తున్నారుత్వరలో ఏపీలో జరగబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ తనదైన పావులు కదుపుతూ..కార్యాచరణను రూపొందిస్తోందట. ఎక్కువ సీట్లను తాము తీసుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలపడితే అది 2029 ఎన్నికలకు ప్లస్ పాయింట్ అవుతుందని లెక్కలు వేసుకుంటుంది. అప్పుడు కనీసం 20 సీట్ల దాకా పొత్తులో భాగంగా గెలుస్తామనేది కమలనాథుల అంచనా అంటున్నారుదీనికి తోడు ఈ మధ్యే ఏపీ బీజేపీ ఎంపీల మీట్‌లో ప్రధాని మోదీ చేసిన దిశానిర్దేశం కూడా పనిచేస్తుందని అంటున్నారు. ఏపీలో వైసీపీపై ఎటాక్ స్టార్ట్ చేయాలని మోదీ సూచించినట్లు చెబుతున్నారు. దీంతో వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకోవాలనేది బీజేపీ స్కెచ్ అన్న టాక్ వినిపిస్తోంది. ఏపీలో బలపడేందుకు బీజేపీ వేస్తున్న మాస్టర్ ప్లాన్స్ ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి మరి

# వైసీపీలో కోల్డ్ వార్...

కర్నూలు, డిసెంబర్ 23,లక్ష్యం న్యూస్

2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి వైసీపీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో అంతా తామేనని.. ముందుండి నడిచిన నేతలంతా సైలెంట్ అయిపోయారు. మాజీ మంత్రులు, కీలక పదవులు చేపట్టిన నేతలు..ఓడిపోగానే సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. చాలా నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లు కూడా లేని పరిస్థితి. ఇప్పుడిప్పుడే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించడం..ఇంచార్జ్‌లు యాక్టివ్‌గా లేని నియోజకవర్గాల్లో మరొకరికి బాధ్యతలు అప్పగించడం వంటి డెసిషన్ తీసుకుంటున్నారు వైసీపీ అధినేత జగన్.ఈ క్రమంలో పార్టీ యాక్టివిటీ..ముందుండి నడిపించే నాయకులు లేక జిల్లాల్లో క్యాడర్ నిరాశలో ఉందన్నది వైసీపీ వర్గాల టాక్. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ క్యాడర్, లీడర్లు సైలెంట్ మోడ్‌లోనే ఉన్న పరిస్థితి. కానీ కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు..ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా అదే నియోజకవర్గంలో కంటిన్యూ అయ్యేందుకు మరికొందరు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీలో వర్గ విభేదాలు పీక్‌కు చేరాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ ఎంపీ బుట్టా రేణుక మరోవైపు యువ నాయకుడు రాజీవ్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కుతుంది. ఎవరికి వారు బల ప్రదర్శనలు చేయడం, పార్టీ లైనుకు భిన్నంగా పోటాపోటీగా కార్యక్రమాలు చేయడం చర్చకు దారితీస్తోంది. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసీపీలో విభేదాలు హీటెక్కాయి. బుట్టా రేణుక వర్గం ఒక కార్యక్రమం చేపట్టగా, రాజీవ్ రెడ్డి వర్గం మరోలా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నాయి. పార్టీ నేతలంతా కలిసి కోటి సంతకాలు సేకరణ పూర్తి చేయాలని వైసీపీ అధినేత జగన్ భావించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలోనూ చెప్పుకొచ్చారు. కానీ ఆ పరిస్థితి కనిపించలేదు. ఇతర చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా.. ఎమ్మిగనూరులో మాత్రం బుట్టా రేణుక వర్సెస్ రాజీవ్ రెడ్డి వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయింది.బలమైన రెడ్డి సామాజిక వర్గం అంతా తనవైపే ఉందని రాజీవ్ రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా జగన్ చెప్పిందే తాను చేస్తున్నానని బుట్టా రేణుక వాదిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ విభేదాలు పెట్టుకొని పార్టీలో చీలికలు తెస్తున్నారని క్యాడర్ రగిలిపోతోందట. ఎవరి తరఫున మాట్లాడితే ఎవరికీ కోపం వస్తుందో..ఏ నేతకు మద్దతు తెలిపితే ఎవరికి కోసం వస్తుందోనన్న డైలమా కార్యకర్తల్లో నెలకొందట. ఇటు బుట్టా, అటు రాజీవ్‌రెడ్డి వర్గాలు ఆర్థికంగా బలంగా ఉండడం, రెండు వర్గాలకు అంతో ఇంతో ప్రజాబలం ఉండటంతో ఎవరినీ కాదనలేని పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఉందట. ఎమ్మిగనూరులో పరిణామాలను పార్టీ అధిష్టానం సీరియస్ తీసుకోకపోవడానికి ఇదే కారణమంటున్నారు. టికెట్ ఫైటే కాదు..ప్రజల్లోకి వెళ్లేప్పుడు కూడా ఎవరికి వారుగా వెళ్లడం ఎవరికి వారుగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి క్యాడర్‌లో ఆందోళనకు దారితీస్తున్నాయట.2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచి బుట్టా రేణుక పోటీ చేశారు. ఆ తర్వాత వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఏడాదిన్నరగా కొనసాగుతూ వచ్చారు. అయితే బుట్టా రేణుక రాజకీయ ఎదుగుదల..మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, ఆయన వర్గీయులకు మింగుడు పడటం లేదట. ఎలాగైనా ఆమెను ఎమ్మిగనూరు నుంచి పంపించాలని పట్టుబట్టి..ఇప్పటికే బుట్టా రేణుకను ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జ్ పదవి నుంచి తప్పించారు. ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనుమడు రాజీవ్‌రెడ్డిని వైసీపీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా..పార్లమెంటు సమన్వయ కర్తగా బుట్టా రేణుక ఎమ్మిగనూరులో తన వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారట. ఇలా రెండు వర్గాలు ఎవరికి వారే బల ప్రదర్శనకు దిగుతుండటంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయట. వర్గపోరుకు వైసీపీ అధిష్టానం ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

# కడపలో రెడ్డప్ప గారి రాజకీయానికి చెక్

కడప డిసెంబర్ 23,లక్ష్యం న్యూస్

ఏపీ రాజకీయాల్లో కడప జిల్లాది ప్రత్యేక స్థానం. ఎందుకంటే దశాబ్దాలుగా అక్కడ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ హవా నడిచింది. నందమూరి తారక రామారావు లాంటి నేతలు సైతం కడప విషయంలో అనేక రకాల ఆలోచనలు చేశారు. కానీ అనుకున్న స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు. కడపలో ఏకపక్ష విజయం తెలుగుదేశం పార్టీకి ఎప్పటికీ లోటే. రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీకి ఆ జిల్లాలో తిరుగులేదు. జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. కానీ గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. పది అసెంబ్లీ సీట్లకు గాను ఏడు చోట్ల టిడిపి కూటమి గెలుపొందింది. నేతలంతా సమన్వయంతో పని చేయడంతో ఇదంతా సాధ్యమైంది. అయితే రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో జరిగిన పరిణామాలకు.. కడపలో రెడ్డప్ప గారి కుటుంబం దూకుడు తోడు కావడంతో టిడిపి కూటమికి ప్లస్ గా మారింది. రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కడప ఎమ్మెల్యేగా విజయం సాధించగా.. ఆమె భర్త శ్రీనివాస్ రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుడిగా చాలా ఏళ్లుగా కొనసాగుతూ వచ్చారు. ఇప్పుడు టిడిపి అధ్యక్ష పదవి నుంచి రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని తొలగించారు. ఇది కడప జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచింది.తెలుగుదేశం పార్టీ కూటమి కడప జిల్లాలో విజయం సాధించింది. ఫలితాలు వచ్చాక మాత్రం నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డికి పార్టీ హై కమాండ్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో ఆయన ఎవరిని లెక్క చేయలేదు. పార్టీ మంచి విజయం సాధించి పట్టు నిలుపుకోవాల్సిన సమయంలో నేతల మధ్య విభేదాలు పెరుగుతుండడం పై హై కమాండ్ ఆందోళన చెందింది. ఇటువంటి తరుణంలో రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని టిడిపి అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగించడం నిజంగా సాహసమే. ఎందుకంటే కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ పట్టు సాధించడానికి ఆ కుటుంబమే కారణం. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. టిడిపి నేతల ఒత్తిడికి చంద్రబాబు తలొగ్గాల్సి వచ్చింది.రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ టిడిపి పగ్గాలు తీసుకొని చాలా ఏళ్లు అవుతోంది. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ అత్యంత క్లిష్ట సమయంలోనే ఆయన అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన గత ఐదేళ్లకు పైగా ఆ పదవిలో ఉన్నారు. టిడిపి అధ్యక్ష బాధ్యతలు అంటేనే ఎవరు ముందుకు రాని రోజుల్లో నేనున్నాను అని ముందుకొచ్చి ఆ బాధ్యతలు స్వీకరించారు. అయితే కూటమి గెలిచిన తర్వాత టిడిపి నేతలతో ఆయనకు విభేదాలు ఏర్పడ్డాయి. సహజంగానే చంద్రబాబుపై ఈ విషయంలో ఒత్తిడి పెరిగింది. అందుకే ఆయన స్థానంలో భూపేష్ రెడ్డిని నియమించారు చంద్రబాబు. ఆయన బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్వయానా అన్న కొడుకు. 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఆదినారాయణ రెడ్డి టిడిపిలోకి ఫిరాయించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి టార్గెట్ అవుతానని భావించి బిజెపిలో చేరారు. కానీ ఆయన అన్న కుమారుడు టిడిపిలోని కొనసాగుతూ వచ్చారు. 2024 ఎన్నికల్లో జమ్మలమడుగు టిడిపి అభ్యర్థిగా భూపేష్ రెడ్డి అంత సిద్ధం చేసుకున్నారు. కానీ చివరి నిమిషంలో బిజెపితో పొత్తు కుదరడంతో ఆ సీటు ఆ పార్టీకి వెళ్ళింది. బాబాయ్ కోసం ఆ సీటు వదులుకున్నారు భూపేష్ రెడ్డి. కడప పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీంతో ఆయనకు టిడిపి జిల్లా అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు చంద్రబాబు. అయితే అదే అధ్యక్ష పదవి కోసం రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి వ్యతిరేకులు ప్రయత్నించారు. చివరకు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయాన్ని తీసుకుని భూపేష్ రెడ్డిని నియమించినట్లు తెలుస్తోంది.

# ట్రెండింగ్ లో సేవ్ ఆరావళి

కేంద్రం ఇచ్చిన సిఫార్సులను సుప్రీంకోర్టు ఆమోదించిన తరువాత 'సేవ్ అరావళి' ప్రచారం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. కేంద్రం నిర్ణయం, సుప్రీంకోర్టు తీర్పు పర్యావరణ వేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ క్రమంలో తాజాగా నిర్ణయాలు.. ఆరావళికి డెత్ వారెంట్ అంటూ కొందరు పేర్కొంటున్నారు. అయితే, కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంది.. సుప్రీంకోర్టు ఏమని ఆమోదించింది.. ఆరావళికి వచ్చే ముప్పు ఏమిటి.. సేవ్ ఆరావళి ప్రచారం సోషల్ మీడియాలో ఎందుకు ట్రెండ్ అవుతోంది.. ఢిల్లీ చుట్టూ ఉన్న ఆరావళి పర్వతాల దగ్గర మైనింగ్ కి అనుమతి ఇవ్వడంతో ప్రారంభమైన రగడ తీవ్రస్థాయికి చేరింది. కంపెనీల లాభం కోసమే ఇలా ఆరావళి పర్వతాల నిర్వచనమే మార్చేశారని ప్రతిపక్షాలు నేతలు, పర్యావరణవేత్తలు ఆందోళనకి దిగారు. కేంద్రం మాత్రం 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న వాటిని పర్వతాలు అనరని.. అసలు ఆరావళి జోలికి తాము వెళ్లడం లేదని వాదిస్తోంది. దీంతో రాజకీయ రగడకి తోడు.. పర్యావరణ కోణంలోనూఆందోళనలకి తావిస్తోంది.మన దేశంలో అత్యంత పురాతనమైన పర్వతశ్రేణి ఆరావళి. ఇది 250 కోట్ల ఏళ్ల క్రితం నాటివని చెప్తారు. గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు ఈ పర్వతాలు విస్తరించగా.. అసలు ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీకి ఇసుక తుఫాన్లు.. ధూళి వగైరా రాకుండా పెట్టని కోటలా కాపాడుతున్నాయంటారు. అసలు ఎడారులు థార్ నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా అడ్డుపడింది కూడా ఈ పర్వతాలే. ఈ పర్వతాలలో అరుదైన ఖనిజాలు ఉన్నాయి. ప్రపంచంలో ఏ పర్వతాల్లోనైనా అరుదైన జీవ జాతులు నిక్షేపాలు ఉంటాయ్. వాటి కోసం అన్వేషణలో భాగంగా ఈ సంపద అంతా నాశనం చేస్తున్నారు.ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం 100 మీటర్ల కంటే ఎత్తు తక్కువ ఉన్న ఏ కొండలనైనా మైనింగ్ చేసుకోవచ్చంటూ.. మౌంటైన్.. అంటే పర్వతాలకు కొత్త నిర్వచనం ఇచ్చింది. దీంతో మైనింగ్ కంపెనీలకు ఆరావళిలో దారి దొరికినట్లైంది. దీనిపైనే పీపుల్ ఫర్ ఆరావళీస్ అనే స్వచ్ఛంద సంస్థ ఆందోళనకి దిగింది.ఇప్పటికే అక్రమ తవ్వకాలు, అభివృద్ధి పేరిట సాగుతున్న కట్టడాలతో? హరియానా, రాజస్థాన్‌లోని చార్ఖీ దాద్రి, భీవానీ జిల్లాల్లో ఆరావళి పర్వతాలు ధ్వంసమయ్యాయి. జీవ వైవిధ్యం నాశనమైంది. పరిస్థితి మరింత దిగజారితే ఉత్తర భారతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఆరావళిలో గనుల తవ్వకాలను సుప్రీంకోర్టు గతంలో నిషేధించినా, అక్రమ కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. ఇప్పుడు పర్వతాలకు కొత్త నిర్వచనం ఇవ్వడంతో ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్ ముప్పు పొంచి ఉంది. అదే జరిగితే, దిల్లీ వరకు థార్ ఎడారి విస్తరించే ప్రమాదముంది. గాలి నాణ్యత మరింత దెబ్బతింటుంది. అనారోగ్య సమస్యలు పెరిగిపోతాయని 'పీపుల్ ఫర్ ఆరావళీస్' హెచ్చరిస్తోంది.ఈ ఏడాది జూన్ 5న స్వయంగా మోదీనే ఆరావళి గ్రీన్ ప్రాజెక్ట్ ప్రారంభించగా.. ఇప్పుడిలా అసలు పర్వతాలంటే ఏంటంటూ కొత్త డెఫినిషన్ ఇవ్వడమే విమర్శలకు తావిస్తోంది. కేంద్రం మాత్రం ప్రతిపక్షాల ఆందోళనను తప్పుబడుతోంది. తాజా నిబంధనల వల్ల పర్వతాలకు ఎలాంటి ముప్పు వాటిల్లదని స్పష్టం చేసింది. కొత్త నిబంధనలతో 90 శాతం పర్వతాలు సురక్షితంగా ఉంచుతామని భరోసా ఇస్తూ.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు, మార్గదర్శకాలకు అనుగుణంగానే పర్వత ప్రాంతాల రక్షణ జరుగుతోందని ప్రకటించింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పని చేస్తామంటోంది కేంద్రం.భారత దేశంలో పురాతనమైన ఆరావళి పర్వత శ్రేణి గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు విస్తరించి ఉంది. ఈ పర్వతాలు దేశ చారిత్ర, భౌగోళిక శాస్త్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సుమారు 700 కిలోమీటర్ల పొడవున పర్వత శ్రేణి విస్తరించి ఉంది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2024లో ఒక విషయం చెప్పింది. ఆరావళిలోని తక్కువ ఎత్తు ఉండే పర్వతాలు.. థార్ ఎడారి నుంచి వచ్చే ధూళి, ఇసుకను అడ్డుకోవడంలో సహజ కవచంగా పనిచేస్తోందని తెలిపింది. ఇది ఢిల్లీ ? ఎన్సీఆర్ ప్రాంతంతో సహా బహుళ రాష్ట్రాలకు భూగర్భ జల రీఛార్జ్, గొప్ప జీవవైవిధ్యాన్ని నిలబెట్టేందుకు సహాయపడుతుంది. కొంతకాలంగా ఆరావళి పర్వతాలపై ఖనిజాలకోసం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అందువల్ల క్రమంగా కొండలు తరిగిపోతున్నాయి. పర్యావరణం దారితప్పుతోంది.. ఈ పర్వతాలు తరిగిపోతూ ఉంటే చలిగాలులు ముందుగానే ఇండియాలోకి వచ్చేస్తాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ పర్వతాల్లో 100 మీటర్ల కంటే (328 అడుగులు) తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో మైనింగ్ జరుపుకోవచ్చునని అనుమతి ఇచ్చింది. కేంద్రం తీరుపై పర్యావరణ వేత్తల నుంచి, పలు పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి100మీటర్లలోపు ఉన్న వాటిని ఆరావళి పర్వతాలుగా చెప్పలేమని, పర్వతం అనేది 100 మీటర్ల కంటే ఎత్తే ఉంటుందనీ,.. అందువల్ల తాము పర్మిషన్ ఇచ్చింది పర్వతాల్ని తొలిచేందుకు కాదని కేంద్రం పేర్కొంది. స్థానిక భూభాగాల నుండి కనీసం 100 మీటర్ల ఎత్తులో ఉన్న కొండలు లేదా ఒకదానికొకటి 500 మీటర్లలోపు ఉన్నటువంటి కొండల సమూహాలు మాత్రమే ఇప్పుడు ఆరావళి శ్రేణిలో భాగంగా గుర్తించబడతాయని కేంద్రం పర్యావరణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# క్వాంటం వ్యాలీ కొత్త దిశ

విజయవాడ, డిసెంబర్ 23, లక్ష్యం న్యూస్

అమరావతి ఇక కేవలం రాజధాని మాత్రమే కాదు. రానున్న కాలంలో దేశానికి దిశ చూపే టెక్నాలజీ కేంద్రంగా మారేందుకు అడుగులు వేస్తోంది. క్వాంటం టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పరిశోధనలు, ఉద్యోగాల కల్పన.. ఆల్ ఇన్ వన్ కాన్సెప్ట్ అమరావతి నుంచే ప్రారంభం కానుంది. తాజాగా క్వాంటం వ్యాలీకి నిధులు విడుదల చేయడంతో ఈ దిశగా ప్రభుత్వ సంకల్పం మరోసారి స్పష్టమైంది. 'ఉద్యోగాలే ఉద్యోగాలు' అన్న నినాదం కాగితాలకే పరిమితం కాకుండా, గ్రౌండ్ పై కనిపించే దశకు చేరుతోంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సీఆర్డీయే 65వ అథారిటీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు అమరావతి భవిష్యత్తుకు మైలురాయిగా నిలుస్తున్నాయి.క్వాంటం వ్యాలీకి సంబంధించిన ప్రత్యేక భవనాల నిర్మాణానికి టెండర్లు ఖరారు కావడం, అదనంగా మరిన్ని భవనాల నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించడం అన్నీ కలిపి అమరావతిని టెక్నాలజీ మ్యాప్‌లో మరో మెట్టు ఎక్కిస్తున్నాయి.ప్రపంచం వేగంగా మారుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డేటా అనలిటిక్స్‌తో పాటు ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ దేశాల భవిష్యత్తును నిర్ణయించే రంగంగా మారింది. కంప్యూటింగ్ శక్తిని విప్లవాత్మకంగా మార్చే ఈ టెక్నాలజీలో ముందడుగు వేయడం అంటే భవిష్యత్తును ముందే అందుకోవడమే. ఆ అవకాశాన్ని అమరావతి సొంతం చేసుకుంటోంది. క్వాంటం వ్యాలీ లక్ష్యం ఒక్క పరిశోధన కేంద్రం మాత్రమే కాదు. ఇది ఒక పూర్తి ఎకోసిస్టమ్. రీసెర్చ్ ల్యాబ్స్, స్టార్టప్ ఇన్క్యుబేషన్, ఇండస్ట్రీ భాగస్వామ్యం, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్స్.. అన్నీ కలిసి పనిచేసే వ్యవస్థ. దీనివల్ల నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని ప్రభుత్వ అంచనా.సీఆర్డీయే సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాల్లో ఒకటి.. క్వాంటం వ్యాలీలో ఎక్విప్‌మెంట్ కోసం ప్రత్యేక భవనం నిర్మించడం. సుమారు 43,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 103.96 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ భవనానికి టెండర్లు పిలిచి ఒ1ను ఖరారు చేశారు. ఇది రెండు ఎకరాల విస్తీర్ణంలో, టెక్నికల్ నిపుణుల డిజైన్ ప్రకారం నిర్మించనున్నారు. ఈ భవనం సాధారణ కార్యాలయంగా కాదు. అత్యాధునిక క్వాంటం పరికరాలు, సెన్సిటివ్ ఎక్విప్‌మెంట్, పరిశోధనల కోసం అవసరమైన ప్రత్యేక వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మించనున్నారు. టెంపరేచర్ కంట్రోల్, వైబ్రేషన్ ఫ్రీ ఫ్లోర్స్, సెక్యూరిటీ అన్నీ కలిపి ప్లాన్ చేసినవిక్వాంటం వ్యాలీలో మరో రెండు భవనాల నిర్మాణాన్ని కూడా వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా, టైమ్‌లైన్‌కు కట్టుబడి ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. "డిజైన్ దశలోనే ఆలస్యం చేయొద్దు. పనులు మొదలైతే ఆగకూడదు" అన్నది ముఖ్యమంత్రి స్పష్టం చేసిన దిశ. ఈ రెండు భవనాలు రీసెర్చ్ టీమ్స్, స్టార్టప్స్, గ్లోబల్ కంపెనీలకు అవసరమైన ఆఫీస్, ల్యాబ్ స్పేస్‌గా ఉపయోగపడనున్నాయి. అంటే, క్వాంటం వ్యాలీ ప్రారంభ దశ నుంచే కార్యకలాపాలు గట్టిగా మొదలయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.క్వాంటం వ్యాలీ వల్ల ఉద్యోగాలు ఎలా వస్తాయి? అన్న ప్రశ్న సహజం. ఇది కేవలం ఒక ప్రభుత్వ ప్రాజెక్ట్ కాదు. ఇది ఒక మల్టీ–లేయర్ ఎకోసిస్టమ్. మొదటి దశలో నిర్మాణ పనుల ద్వారానే వందల మంది కార్మికులకు ఉపాధి. ఇంజినీర్లు, టెక్నికల్ సిబ్బంది, సపోర్ట్ స్టాఫ్? అందరూ అవసరం.రెండో దశలో పరిశోధన కేంద్రాలు ప్రారంభమవుతాయి. ఫిజిక్స్, మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న యువతకు రీసెర్చ్ అసిస్టెంట్స్, సైంటిస్ట్స్, ల్యాబ్ టెక్నీషియన్లుగా అవకాశాలు. మూడో దశలో స్టార్టప్స్. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం సెక్యూరిటీ, క్వాంటం సెన్సార్స్ వంటి రంగాల్లో స్టార్టప్స్ రావడం ద్వారా సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, డేటా సైంటిస్ట్స్, హార్డ్‌వేర్ ఇంజినీర్లకు భారీగా ఉద్యోగాలు. నాలుగో దశలో గ్లోబల్ కంపెనీలు. ఒకసారి ఎకోసిస్టమ్ ఏర్పడితే, పెద్ద కంపెనీలు అమరావతిని తమ ఆర్‌అండ్‌డీ హబ్‌గా ఎంచుకునే అవకాశం ఉంది. అప్పుడు ఉద్యోగాల సంఖ్య వేలల్లోకి వెళ్తుందిఇప్పటివరకు ఐటీ అంటే బెంగళూరు, హైదరాబాద్ అన్న భావన ఉండేది. క్వాంటం వ్యాలీతో అమరావతి కూడా ఆ లిస్టులో చేరనుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ యువతకు ఇది గోల్డెన్ ఛాన్స్. బయట రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి తగ్గే అవకాశం ఉంది. ఇక్కడే చదువు, ఇక్కడే పరిశోధన, ఇక్కడే ఉద్యోగం?అన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కాలేజీలతో లింకేజ్ ఏర్పడితే, స్టూడెంట్స్‌కు ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్ట్ వర్క్స్, ప్లేస్‌మెంట్స్? అన్నీ కలిపి ప్లాట్‌ఫామ్‌గా క్వాంటం వ్యాలీ మారుతుంది. అమరావతి బ్రాండ్ బలపడేలా క్వాంటం వ్యాలీ కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు. ఇది అమరావతి బ్రాండ్‌ను గ్లోబల్ మ్యాప్‌పై నిలబెట్టే ప్రయత్నం. ఇప్పటివరకు అమరావతి అంటే పరిపాలనా రాజధాని అనే గుర్తింపు. ఇకపై టెక్నాలజీ రాజధానిగా కూడా గుర్తింపు పొందే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది ఇతర రంగాలకు కూడా ఊతమిస్తుంది. హౌసింగ్, రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్? అన్ని రంగాల్లో ఉద్యోగాలు పెరిగితే నగరంలో ఆర్థిక చక్రం వేగం పెరుగుతుంది. స్పష్టమైన విజన్ సీఆర్డీయే సమావేశంలో కనిపించింది.

# భారీగా పెరిగిన కోడిగ్రుడ్డు ధర

విజయవాడ, డిసెంబర్ 23 లక్ష్యం న్యూస్

నాన్‌వెజ్ ప్రియులకు ఇది బ్యాడ్‌న్యూస్ అనే చెప్పవచ్చు. ఇప్పటికే కోడి గుడ్ల ధరలు పెరుగుతోండగా.. దానితో పాటు చికెన్ ధరలు కూడా భగ్గుమంటున్నాయి. త్వరలో క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి లాంటి ప్రధాన పండుగలు వస్తుండటంతో వివిధ ప్రాంతాలకు కోళ్ల సరఫరా పెరిగిపోయింది. దీంతో డిమాండ్ కారణంగా చికెన్ ధరలు పెరిగిపోతున్నాయి. దాణా ఖర్చులు పెరుగడంతో కోళ్ల ఫామ్స్ నిర్వహణ కూడా యజమానులకు కష్టంగా మారిపోయింది. దీంతో ధరల పెరుగుదలకు ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. గుడ్లు, చికెన్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీంతో పండుగ వేళ సామాన్యులకు భారం తప్పడం లేదు. మరికొన్ని రోజుల పాటు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని తెలుస్తోంది.నెల క్రిందట గుడ్డు ధర రూ.5 ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.3 పెరిగి రూ.8కి చేరుకుంది. హోల్‌సెల్ మార్కెట్లో రూ.7.50గా ఉండగా.. రిటైలర్లు రూ.8కి విక్రయిస్తున్నారు. ఇక నాటుకోడి గుడ్డు ధర రూ.15 పలుకుతోంది. ఇక వీటితో పాటు చికెన్ ధరలు కూడా ఆమాంతం పెరిగాయి. నెలలోనే రూ.100 మేర కేజీ చికెన్ ధర పెరిగింది. నెల క్రితం రూ.190 నుంచి రూ.200 మధ్య కేజీ చికెన్ ధర కొనసాగింది. ఈ నెల ప్రారంభంలో రూ.230 వరకు చేరుకోగా.. ఆదివారం నాటికి రూ.290కి చేరుకుంది. దీంతో నెల రోజుల్లో రూ.100 మేర చికెన్ ధర పెరిగినట్లయింది. పండుగల సీజన్ కావడంతో చికెన్‌కు ఫుల్ డిమాండ్ పెరగడం, డిమాండ్‌కు తగ్గట్లు కోళ్ల ఫామ్స్ నుంచి కోళ్లు రాకపోవడంతో ధరలు పెంచుతున్నారు.ఇక కోళ్లకు వేసే దాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయి. అలాగే ఇతర ఖర్చులు కూడా పెరగడంతో చికెన్ ధరలు పెంచాల్సి వస్తోందని యజమానులు చెబుతున్నారు. అసలే త్వరలో పండుగల సీజన్ వస్తుండటంతో చికెన్ ఎక్కువగా తింటూ ఉంటారు. ఈ సమయంలో రేట్లు పెరగడం సామాన్యులకు భారం కానుందని చెప్పవచ్చు. మరో నెల రోజుల పాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఆ తర్వాత ధరలు తగ్గే అవకాశం ఉంటుందని పౌల్ట్రీ ఎక్స్‌పర్ట్ చెబుతున్నారు.ప్రస్తుతం ఒక్క కోడిగుడ్డు రికార్డు స్థాయిలో రూ. 8కి చేరింది. ఇక హోల్‌సేల్ మార్కెట్లోనే ఒక్కో గుడ్డు ధర రూ.7.30 పలుకుతుండటం విశేషం. గతంలో ఒక ట్రే (30 గుడ్లు) రూ.160 నుంచి రూ.170 వరకు లభించేవి. కానీ, ప్రస్తుతం అది రూ.210 నుంచి రూ. 220కి చేరింది. కోడిగుడ్డు ధరలు ఈ స్థాయికి చేరుకోవడం పౌల్ట్రీ ఇండస్ట్రీ చరిత్రలోనే తొలిసారి అని చెబుతున్నారు. అయితే, ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ కు తగిన ఉత్పత్తి లేకపోవడమే. ఇక నాటు కోడి గుడ్ల విషయానికి వస్తే ఒక్కో గుడ్డు ధర రూ.15 వరకు పలుకుతోంది.గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే, కోళ్ల ఫారాల నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్న నేపథ్యంలో చాలా మంది పౌల్ట్రీ యాజమానులు ఈ రంగానికి దూరమవుతున్నారు. కోళ్లకు పెట్టే దాణా, మక్కలు, సోయా, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల చిన్న, మధ్యతరహా రైతులు కోళ్ల ఫారాలను మూసివేస్తున్న పరిస్థితి. గతంలో కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 20కోట్ల గుడ్లు నిల్వ ఉండేవని, ప్రస్తుతం ఆ నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరికొద్దిరోజులు కోడిగుడ్డు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. కోళ్ల దాణాపై సబ్సిడీ ఇవ్వడం లేదా ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప ధరలు అదుపులోకి వచ్చే సూచనలు కనిపించడం లేదు.

# వన్ స్టాప్ సొల్యూషన్ యాప్

నెల్లూరు, డిసెంబర్ 23, లక్ష్యం న్యూస్

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పురమిత్ర పేరుతో కూటమి ప్రభుత్వం ఓ యాప్‌ను గతంలో అందుబాటులోకి తెచ్చింది. తాజాగా ఈ యాప్‌లో పలు మార్పులు చేశారు. ఇక నుంచి ప్రజలు సమస్యలు మరింత త్వరగా పరిష్కారం కానున్నాయి.ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం పురమిత్ర యాప్‌ను గతంలో తీసుకొచ్చింది. ఈ యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని ప్రజలు ఫొటోలతో సహా తమ సమస్యను అప్‌లోడ్ చేయవచ్చు. ప్రభుత్వ వీలైనంత త్వరగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు.అధికారులు సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. అయితే తాజాగా ఈ యాప్‌కి సంబంధించి ఏపీ ప్రభుత్వం పలు కీలక మార్పులు చేసింది. ఒక ప్రాంతంలో ఒకే అంశంపై ఐదుకిపైగా ఫిర్యాదులు వస్తే మున్సిపల్ కమిషనర్ల లాగిన్‌లో ఆరెంజ్ కలర్ హాట్‌స్పాట్లుగా కనిపిస్తాయి. వీటిని పరిష్కరించడానికి అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనల్లో హై ప్రయారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.ఒక సమస్యపై ఏదైనా ప్రాంతంలో ఐదుకిపైగా ఫిర్యాదులు వస్తే అవి కమిషనర్ల దృష్టికి ఆటోమేటిక్‌గా వెళ్తాయి. కమిషనర్ల లాగిన్స్‌లో అవి హాట్‌స్పాట్లుగా కనిపించడం వల్ల వెంటనే చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది. నగరపాలక, మున్సిపల్, నగర పంచాయితీల కమిషనర్ల లాగిన్స్‌లో ఈ కొత్త మార్పు కనిపించనుంది.ఇలా ఒకే సమస్యపై ఐదు మందికిపైగా ఫిర్యాదు చేసినప్పుడు అది హాట్‌స్పాట్‌గా యాప్‌లో కనిపించడం వల్ల అక్కడ సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు అర్థమవుతుంది. దీని వల్ల అధికారులు వెంటనే అప్రమత్తమై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చు. దీని వల్ల ప్రజల సమస్యకు కూడా వెంటనే పరిష్కారం లభిస్తుంది.అంతేకాకుండా అధికారులందరూ కలిసి సమస్యను పరిష్కరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి ఈ సమస్యను పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించినట్లు యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య, కుక్కలు, దోమల బెడద వంటి సమస్యలను కమిషనర్ల స్థాయిలోనే పరిష్కరించాలి.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO